నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | బుధవారం 4-3-2020 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2018-20 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :26 | సంచిక: 187 | పేజీలు: 4 | వెల: రూ.1/-

కరోనాపై ఆందోళన వద్దు

అధికారులతో సమీక్షించా

ట్విట్టర్‌లో వెల్లడించిన ప్రధాని మోదీ

న్యూఢిల్లీ,మార్చి3 (ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌పై ఎవరూ ఆందోళన చెందొద్దని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. కరోనా నియంత్రణకు వివిధ మంత్రిత్వ శాఖలు, రాష్ట్రాలు కలిసికట్టుగా సమన్వయంతో పని చేయాలన్నారు మోదీ. కరోనా వైరస్ వ్యాప్తిపై అధికారులతో సమీక్షించానని ట్విట్టర్‌లో ప్రధాని పేర్కొన్నారు. ఇతర దేశాల నుంచి వచ్చే వ్యక్తులకు ఎప్పటికప్పుడు స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించి.. సరైన వైద్యాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నామని చెప్పారు. ఎవరూ భయపడాల్సిన అవసరం లేదని మోదీ స్పష్టం చేశారు. మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం రోజున తన ట్విట్టర్ అకౌంట్ ను మహిళలకే అంకితమిస్తున్నట్లు మోదీ చెప్పారు. ప్రేరణాత్మకంగా నిలిచిన మహిళల కథనాలను ఆ రోజున ట్వీట్ చేయనున్నారు. లక్షలాది మంది మహిళలకు ఈ కథనాలు ప్రేరణగా నిలుస్తాయని మోదీ ఆశాభావం వ్యక్తం చేశారు. మీకు అలాంటి మహిళల కథనాలు తెలిస్తే తమకు షేర్ చేయాలని ప్రధాని సూచించారు.

నేటినుంచే ఇంటర్ వార్షిక పరీక్షలు

అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు

విద్యార్థుల కోసం ప్రత్యేక బస్సులు నడపనున్న ఆర్టీసీ

నిముషం నిబంధనతో ముందే కేంద్రాలకు చేరుకోవాలి

రాష్ట్రవ్యాప్తంగా పక్కాగా ఏర్పాట్లు చేసిన బోర్డు

హైదరాబాద్,మార్చి3(ఆర్ఎన్ఎ): ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు బుధవారం నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ మేరకు పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. మార్చి 4 నుంచి 18 వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు పరీక్ష జరుగనున్నాయి. నిముషం నిబంధన అమల్లో ఉన్నందున తల్లిదండ్రులు జాగ్రత్తలు తీసుకోవాలని, పిల్లలను అందుకు సన్నద్ధం చేయాలని ఉన్నతవిద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చిత్రారామచంద్రన్ సూచించారు. పరీక్షా కేంద్రాలకు గంటముందుగానే చేరుకునేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలన్నారు. అలాగే నిబంధనల మేరకు విద్యార్థులు కూడా పరక్షలకు సిద్ధంగా ఉండాలన్నారు. ఎలాంటి ఒత్తడికి లోనుకాకుండా పరీక్షలు రాయాలన్నారు. పరీక్ష సమయానికంటే నిమిషం ఆలస్యమైనా అనుమతి ఉండదు. ప్రతి రోజు పరీక్షలు ఉదయం 9 గంటలకు ప్రారంభం కానున్నాయి. అయితే నిర్ణీత సమయానికంటే ఒక నిమిషం ఆలస్యమైనా పరీక్షలకు అనుమతించరు. దీన్ని దృష్టిలో ఉంచుకుని విద్యార్థులంతా ఆయా పరీక్ష కేంద్రాలకు గంట ముందుగానే చేరుకోవాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించిన తర్వాత తిరిగి ముగిసే వరకు బయటకు అనుమ తించరు. పరీక్ష ప్యాడ్, హాల్‌టికెట్ , పెన్నులు మినహా ఇతర వస్తువులను పరీక్ష హాల్లోకి అనుమతించరు. పరీక్ష రోజున అన్ని పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉండనుంది. పరీక్షా కేంద్రాల సమీపంలోని జిరాక్స్ కేంద్రాలను మూసేయాలని ఆదేశించారు. ప్రతి పరీక్ష కేంద్రంపై జీపీఎస్‌తో నిఘా ఏర్పాటు చేయనుండగా.. సీసీ కెమెరాల ఎదుటనే ప్రశ్న పత్రాలను పోలీసుల సమక్షంలో తెరవాల్సి ఉంటుంది. మరో వైపు పరీక్ష కేంద్రాల తనిఖీకి సీనియర్ అధ్యాపకులతో ఫ్లయింగ్, సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఇంటర్ విద్యా శాఖ నియమించింది. ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణకు విద్యాశాఖ అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. ప్రతి పరీక్ష కేంద్రానికి చీఫ్ సూపరింటెండెంట్, డిపార్టుమెంటల్ అధికారులను నియమించారు. అదేవిధంగా కస్టోడియన్స్, 2 ఫ్లయింగ్, ప్రతీ పరీక్ష కేంద్రాన్ని సందర్శించేలా సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను ఏర్పాటు చేశారు. వీరితోపాటు డీఐఈవో, జిల్లా పరీక్షల విభాగం, హైపవర్ కమిటీ అధికారులు సైతం ఆకస్మిక తనిఖీలు చేయనున్నారు. పరీక్షల్లో అక్రమాలు, మాస్ కాపియింగ్‌కు చెక్ పెట్టేలా ఈ సారి పరీక్ష కేంద్రాలను జీపీఎస్‌తో అనుసంధానం చేయనున్నట్లు సమాచారం. పరీక్ష జరిగే సమయంతో పాటు పేపర్స్‌ను ప్యాకింగ్ చేసే వరకు ఆ కేంద్రంపై ప్రత్యేక నిఘా ఉంటుంది. పరీక్షకేంద్రంలో చీఫ్ సూపరింటెంట్ తప్ప ఎవ్వరూ సెల్‌ఫోన్లు ఉపయోగించరాదు. పరీక్ష కేంద్రంలో ఎవరైనా సెల్‌ఫోన్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తులు వినియోగిస్తే జీపీఎస్ సాయంతో అధికారులకు తెలుస్తుంది. అలా జరిగితే ఆ పరీక్ష కేంద్రం చీఫ్ సూపరింటెండెంట్‌తో పాటు డిపార్టుమెంటల్ అధికారి, ఇతరులపై కఠిన చర్యలు తీసుకునేలా ఇంటర్మీడియట్ బోర్డు నిబంధనను అమలు చేస్తుంది. పరీక్షలో విద్యార్థులను జంబ్లింగ్ విధానంలో హాల్ టికెట్లను జారీ చేయనున్నట్లు తెలుస్తోంది. జంబ్లింగ్ విధానంలో ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. ఇన్విజిలేటర్ల తీరుపై సైతం ప్రత్యేక నిఘా ఉంచనున్నారు. పరీక్ష కేంద్రంలోకి ప్రవేశించగానే వారి వద్ద సెల్‌ఫోన్లను చీఫ్ సూపరింటెండెంట్‌కు అప్పగించి పరీక్ష ముగిసిన తర్వాత తీసుకోవాలి. కాపియి ంగ్‌కు పాల్పడినా ప్రోత్సహించినా అధికారులు చర్యలు తీసుకుంటారు. పరీక్ష జరిగే సమయంతో పాటు పేపర్స్‌ను ప్యాకింగ్ చేసే వరకు ఆ కేంద్రంపై ప్రత్యేక నిఘా ఉంటుంది.

కరోనాపై అప్రమత్తం అయిన తెలంగాణ సర్కార్

ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు సూచన

24 గంటల పాటు నడిచే కాల్ సెంటర్ ఏర్పాటు

అన్ని మున్సిపాలిటీల్లో పెద్ద ఎత్తు ప్రచారం

కరోనా చికిత్స కోసం ప్రత్యేక ఆస్పత్రి ఏర్పాటు

ప్రైవేట్ ఆస్పత్రుల్లో చికిత్సకు అనుమతించరాదు

సోషల్ మీడియా దుష్ప్రచారాలపై అదుపు

మంత్రివర్గ ఉపసంఘం భేటీలో సుదీర్ఘ చర్చ

హైదరాబాద్,మార్చి3 (ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ నివారణపై తెలంగాణ సర్కార్ మరింత అప్రమత్తమైంది. తోణ చర్యలకు రంగంఓలకి దిగింది. కరోనా కేసులు ఎక్కడన్నా అనుమానాలు వస్తే ప్రభుత్వానుపత్రికే రెఫర్ చేయాలని కోరింది. రాష్ట్రంలో తొలి కోవిడ్-19 కేసు నమోదైన నేపథ్యంలో మంత్రివర్గ ఉపసంఘం మంగళవారం భేటీ అయింది. కరోనా వ్యాధి లక్షణాలు ఉన్న వారి సహాయార్థం ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలని మంత్రులు సూచించారు. 24 గంటల పాటు నడిచే కాల్ సెంటర్ ఏర్పాటుతో పాటు ప్రస్తుతం ఉన్న కాల్ సెంటర్ సామర్థ్యాన్ని మరింతగా పెంచాలని అన్నారు. గతంలో వచ్చిన ఇతర వైరస్‌లతో పోల్చితే కరోనా వైరస్‌లో మరణాల రేటు తక్కువగా ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని మంత్రులు చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా సిద్ధంగా ఉందని వివరించారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో జరుగిన ఈ భేటీలో మంత్రులు ఈటల రాజేందర్, కె.తారక రామా రావు, ఎర్రబెల్లి దయాకర్ రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, వైద్యారోగ్య శాఖతోపాటు వివిధ శాఖల అధిపతులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కరోనా చికిత్స కోసం ప్రత్యేక ఆస్పత్రి ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. కరోనా వైరస్ నియంత్రణకు ఇప్పటికే వైద్యారోగ్య శాఖ పలు కీలక నిర్ణయాలు తీసుకుందని మంత్రి తెలిపారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లోకి ఊపిరితిత్తుల వ్యాధి నిపుణులు, నర్సులను సరిపోయేంత మందిని తీసుకుంటామన్నారు. ప్రయివేటు ఆస్పత్రులను కూడా అప్రమత్తం చేస్తున్నామని మంత్రి చెప్పారు. కరోనా అనుమానితులను ప్రభుత్వ ఆస్పత్రులకు పంపాలని కోరామని ఈటల రాజేందర్ పేర్కొన్నారు. ప్రజలకు విశ్వాసం కలిగించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు. 9 ప్రభుత్వ శాఖలు సమన్వయంతో పని చేస్తాయి. ప్రతి శాఖకు ఒక నోడల్ అధికారి ఉంటారని మంత్రి తెలిపారు. కరోనా వైరస్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై మంత్రి వర్గ ఉపసంఘం.. ఎంసీఆర్‌హెచ్‌ఆర్డీలో సమావేశమైంది. ఈ సమావేశానికి మంత్రులు ఈటల రాజేందర్, కేటీఆర్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సోమేశ్ కుమార్, ఆయా శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. కరోనా వైరస్ వ్యాప్తి చేశారు. వైరస్‌పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు హైదరాబాద్‌తో పాటు అన్ని మున్సిపాలిటీల్లో హోర్డింగ్‌లతో పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహిస్తామని అన్నారు. తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ భాషల్లో ప్రజలకు అవగాహన కల్పిస్తామన్నారు. వైరస్‌పై అసత్య ప్రచారం చేసే వారిపై చర్యలు తప్పవని పేర్కొన్నారు.

కరోనా సమస్యను ఉపయోగించుకుని.. ఎవరైనా వ్యాపార ప్రయోజనాలకు చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై పురపాలక, పంచాయతీరాజ్, వైద్య శాఖ అధికారులతో కలిసి మంత్రులు సమీక్షించారు. ప్రజల్లో అవగాహన పెంచడం సహా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై చర్చించారు.

కరోనా వైరస్‌పై హైదరాబాద్‌లో భేటీ అయి అధికారులతో చర్చించిన మంత్రివర్గ ఉపసంఘం సభ్యులు కెటిఆర్, ఈటెల తదితరులు

తప్పుడు ప్రచారం చేస్తే చర్యలు తప్పవు

కరోనా వస్తే చనిపోతారన్న ప్రచారంలో వాస్తవం లేదని రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కె. తారక రామారావు అన్నారు. కరోనా వైరస్‌పై ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం వాడుకుంటే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇప్పటికే గాంధీ ఆస్పత్రిలో కరోనా మెడికేషన్‌కు అవసరమైన అన్ని ఏర్పాట్లు సిద్ధంగా ఉన్నాయని గుర్తు చేశారు. వైరస్ వ్యాప్తిని అడ్డుకునేందుకు, ప్రజలను చైతన్యం చేసేందుకు పత్రికలు, టీవీలు, సోషల్ మీడియాలో విస్తృత ప్రచారం నిర్వహించాలని, దీనికోసం సమాచార, ప్రచార శాఖ ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని మంత్రి ఆదేశించారు.

సునీతా కృష్ణన్‌కు కరోనా నెగిటివ్

ప్రజ్వల సంస్థ వ్యవస్థాపకురాలు, మహిళల హక్కుల పోరాటకర్త సునీతా కృష్ణన్‌కు కరోనా వైరస్ సోకలేదని వైద్య పరీక్షల్లో తేలింది.

కరోనా వైరస్ లక్షణాలతో ఆమె సోమవారం గాంధీ ఆస్పత్రిలోని ఐసోలేషన్ వార్డులో చేరారు. ఆమెకు నిర్వహించిన వైద్య పరీక్షల రిపోర్టు మంగళవారం వచ్చింది. ఈ మేరకు సునీతా కృష్ణన్ ట్వీట్ చేశారు. తనకు కరోనా వైరస్ పరీక్షా ఫలితం నెగిటివ్ వచ్చిందని ట్వీట్‌లో పేర్కొన్నారు. ఫలితం నెగిటివ్ రావడంతో ఎంతో ఉపశమనం లభించిందని కృష్ణన్ తెలిపారు. తన ఆరోగ్యం కోసం ప్రార్థించిన ప్రతి ఒక్కరికి సునీతా కృష్ణన్ కృతజ్ఞతలు చెప్పారు. ఇటీవలే బ్యాంకాక్ నుంచి వచ్చిన సునీతా కృష్ణన్‌కు దగ్గుతో బాధపడింది.

దగ్గు ఎంతకీ తగ్గకపోవడంతో.. గాంధీ ఆస్పత్రిలో చేరానని నిన్న ఆమె ట్వీట్ చేసిన విషయం తెలిసిందే. తన ఆరోగ్యంపై వస్తున్న ఎలాంటి పుకార్లు, నకిలీ వార్తలను నమ్మొద్దని కృష్ణన్ ట్విట్టర్ ద్వారా కోరారు.

టెక్కీకి కరోనా సోడంతో మై అలర్ట్

అతడి సన్నిహితులను గుర్తించే పనిలో సర్కార్

మహేంద్రాహిల్స్ ప్రాంతవాసి కావడంతో స్థానికుల భయం

తోణం పారిశుధ్య పనులు చేపట్టిన మున్సిపల్ అధికారులు

హైదరాబాద్,మార్చి3(ఆర్ఎన్ఎ): ప్రపంచాన్ని గడగడలాడిస్తున్న కరోనా వైరస్.. హైదరాబాద్‌కూ పాకడంతో జంటనగరాల్లో కలకలం రేపుతోంది. హైదరాబాద్‌లో కరోనా వైరస్ పాజిటివ్ కేసు నమోదు కావడం ఒక్కసారిగా ప్రజలను కుదిపేసింది. సికింద్రాబాద్‌లోని మహేంద్రా హిల్స్‌కు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు కరోనా పాజిటివ్ అని తేలడంతో జంటనగరాలు భయం గుప్పిట్లో చేరిపోయాయి. ఇక ఈ ప్రాంత వాసుల్లో భయం తీవ్రం అయ్యింది. ప్రస్తుతం ఆ యువకుడు ప్రస్తుతం గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. మహేంద్ర హిల్స్‌కు చెందిన 24 ఏళ్ల సాఫ్ట్‌వేర్ ఇంజనీర్.. కరోనా వైరస్ బారిన పడ్డారు. బెంగళూరులో ఓ కంపెనీలో పనిచేస్తున్న ఆయన.. ఇటీవలే దుబాయ్ వెళ్లొచ్చారు. అక్కడ హాంకాంగ్‌కు చెందినవారితో కలిసి పనిచేశారు. ఫిబ్రవరి 20న బెంగళూరుకు తిరిగొచ్చారు. అక్కడి నుంచి బస్సులో ఫిబ్రవరి 22న హైదరాబాద్‌కు చేరుకున్నారు. ఇక్కడికి వచ్చాక.. వైరస్ సోకిన లక్షణాలు కనపడడంతో తొలుత సికింద్రాబాద్‌లోని ఒక ప్రైవేటు ఆస్పత్రిలో ఔట్ పేషెంట్‌గా చికిత్స తీసుకున్నారు.

ఈ క్రమంలో ఆయన సికింద్రాబాద్‌లో పలు ప్రాంతాల్లో తిరిగినట్టు సమాచారం. జ్వరం తగ్గకపోవడంతో ఫిబ్రవరి 27న ఆ ఆస్పత్రిలో ఇన్‌పేషెంట్‌గా చేరారు. ఎంతకీ జ్వరం తగ్గకపోవడంతో.. ఆ ఆస్పత్రిలోని వైద్యులకు అనుమానం వచ్చి ఆయన్ను గాంధీ ఆస్పత్రికి పంపారు. మార్చి 1న గాంధీలో చేరిన ఆయన రక్త నమూనాలను పుణెలోని వైరాలజీ ల్యాబ్‌కు పంపగా.. కరోనా పాజిటివ్ వచ్చింది. ఈ విషయాన్ని కేంద్రం సోమవారం అధికారికంగా ప్రకటించింది. తెలంగాణ రాష్ట్రాన్ని కూడా అప్రమత్తం చేసింది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం ఆగమేఘాలపై స్పందించింది. ఈ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్‌కు సంబంధించి కొన్ని భయంకర నిజాలు వెలుగులోకి రావడంతో ఆ ప్రాంత వాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇంటి నుంచి బయటకు వచ్చేందుకు సైతం జంకుతున్నారు. ప్రస్తుతం మహేంద్రా హిల్స్ ప్రాంతమంతా నిర్మానుష్యంగా మారిపోయింది. అలెర్ట్ అయిన జీహెచ్ఎంసీ అధికారులు కరోనా వైరస్ వ్యాప్తి చెందకుండా పారిశుధ్య పనులు చేపట్టారు. ఆ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ బెంగుళూరు నుంచి ఈ నెల 22న హైదరాబాద్‌కు వచ్చారు. అప్పటి నుంచి 80 మందితో సన్నిహితంగా ఉన్నట్టు తెలుస్తోంది. ప్రస్తుతం వారిని గుర్తించే పనిలో వైద్య ఆరోగ్యశాఖ ఉంది.

తుపాకీ పేల్చిన మాజీ నక్సలైట్

లైసెన్స్‌డ్ తుపాకీ దుర్వినియోగం

కామారెడ్డి, మార్చి3 (ఆర్ఎన్ఎ): కామారెడ్డి జిల్లాలోని రామారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలోని పోసానిపేట గ్రామానికి చెందిన మాజీ నక్సలైట్ శిలాసాగర్ తన దగ్గర ఉన్న లైసెన్స్‌డ్ తుపాకీని దుర్వినియోగం చేసినందుకు కేసు నమోదైంది. ఎస్పీ శ్వేత తెలిపిన వివరాలిలా ఉన్నాయి. మాజీ నక్సలైట్ అయిన శిలాసాగర్ లైసెన్స్‌డ్ తుపాకీ కలిగి ఉన్నాడు. ఆయనకు కుటుంబ సభ్యులతో గొడవలు ఉన్నాయి. ఆదివారం రాత్రి ఇరువర్గాల మధ్య గొడవ జరిగింది. దీంతో కుటుంబ సభ్యులను బెదిరించడం కోసం తన దగ్గర ఉన్న లైసెన్స్‌డ్ తుపాకీని బయటకు తీసి ఒక రౌండ్ కాల్చాడు. ఈ విషయమై శిలాసాగర్ కూతురు శ్రీలేఖ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నామని ఎస్పీ తెలిపారు. బెదిరించడమే గాకుండా ఆయుధ లైసెన్సును దుర్వినియోగం చేయడం కూడా నేరమన్నారు. చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

కారుతో బైకును ఢీకొట్టిన రిటైర్డ్ ఎఎస్సై

జగిత్యాల,మార్చి3(ఆర్ఎన్ఎ): కారుతో బైక్ ను ఢీకొట్టిన ఓ రిటైర్డ్ పోలీస్ పరారయ్యాడు. ఈ ఘటన జగిత్యాల జిల్లా కేంద్రం రాజీవ్ బైపాస్ లో జరిగింది. మంగళవారం పొద్దున కారును వేగంగా నడుపుకుంటూ వెళున్న ఏఎస్సై హస్నుద్దీన్ మలుపుతిరుగుతున్న ఓ బైక్ ను ఢీకొట్టాడు. ఆతర్వాత పరారి అయ్యాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు స్థానిక సీసీ కెమెరాలను చెక్ చేయగా? యాక్సిడెంట్ చేసిన అతను రిటైర్డ్ ఏఎస్సై హస్నుద్దీన్ గా తేలచ్చారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

కరోనాతో ఢిల్లీలో కలకలం

రెండు స్కూళ్లకు సెలవులు

ప్రకటించిన యాజమాన్యం

ఇటలీ వెళ్లి వచ్చిన వ్యక్తికి

కరోనా సోకడంతో నిర్ణయం

న్యూఢిల్లీ,మార్చి3(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ తో అప్రమత్తమైన ఢిల్లీకి చెందిన రెండు స్కూళ్ల యాజమాన్యం అప్రమత్తమైంది. నోయిడాకు చెందిన శ్రీరామ్ మిలీనియం స్కూల్, శివ నాడార్ స్కూల్ కు రెండు వారాల పాటు స్కూల్ కు సెలవులు ఇస్తున్నట్లు ప్రకటించింది. ఇటీవల ఓ వ్యక్తి ఢిల్లీ నుంచి ఇటలీ వెళ్లి రాగా,ఆ వ్యక్తి కరోనా వైరస్ పై అనుమానం రావడంతో మయూర్ విహార్‌లో ఉన్న ఓ వైద్యుణ్ని సంప్రదించాడు. వైద్య పరీక్షలు నిర్వహించిన ఆ వైద్యుడు కరోనా సోకినట్లు కన్ఫాం చేయలేదు. అయితే బాధితుడు అత్యవసర చికిత్స కోసం రామ్ మనోహర్ లోహియాలో చేరాడు. వైద్య పరీక్షలు చేసిన వైద్యులు..బాధితుడు బ్లడ్ శాంపిల్స్ ను పరీక్షలు నిర్వహించగా తాజాగా అతడికి కరోనా అటాక్ అయినట్లు గుర్తించారు.ఇదిలా ఉంటే కరోనా వైరస్ బాధితుడి కుమార్తె శ్రీరామ్ మిలీనియం స్కూల్లో చదువుతుంది. ఇటలీ నుంచి వచ్చిన బాధితుడు కుమార్తె బర్త్ డే వేడుకల్ని ఘనంగా నిర్వహించాడు. ఆ వేడుకలకు మిలీనియం స్కూల్ పిల్లలు హాజరయ్యారు. తాజాగా బాధితుడికి కరోనా వైరస్ ఉందని తేలడంతో అప్రమత్తమైన కేంద్ర ఆరోగ్య శాఖ..బర్త్ డే సెలబ్రేషన్స్‌లో పాల్గొన్న స్కూల్ పిల్లలకు వైద్య పరీక్షలు నిర్వహించేలా ఆదేశాలు జారీ చేసింది. కరోనా వైరస్ ప్రస్తావించని శ్రీరామ మిలీనియంకు చెందిన రెండు విద్యా సంస్థలకు యాజమాన్యం సెలవులు ప్రకటించింది. ఈ సందర్భంగా శ్రీరామ్ మిలీనియం ప్రిన్సిపల్ ఉత్తరాసింగ్ పిల్లల తల్లిదండ్రు లకు సర్క్యూలర్ జారీ చేశారు. వారం రోజుల పాటు స్కూల్ కు సెలవులు ప్రకటిస్తున్నాం. ఫ్లూతో బాధపడే పిల్లల్ని స్కూల్ పంపొద్దు. కొన్ని అనివార్య పరిస్థితుల కారణంగా మేము ఈ రోజు షెడ్యూల్ చేసిన పరీక్షలను వాయిదా వేస్తున్నాం. ఎగ్జామ్స్ రీషెడ్యూల్ ను త్వరలోనే ప్రకటిస్తాం. బోర్డ్ పరీక్షలు మామూలుగానే కొనసాగుతాయిని తెలిపారు. 7నుంచి 11 తరగతుల పిల్లలు కావాలనుకుంటే అదనపు తరగతులకు రావచ్చు. 6వ తరగతి ,ఐజిసిఎస్ఇ తరగతుల విద్యార్థులకు హాలిడేన్ ప్రకటిస్తున్నాం అంటూ మెయిల్ చేశారు.

పార్లమెంట్‌కు వెళ్లిన ఢిల్లీ సీఎం కేజీవ్రాల్

-మోదీతో ప్రత్యేక సమావేశం!

న్యూఢిల్లీ, మార్చి3(ఆర్ఎన్ఎ): ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజీవ్రాల్ పార్లమెంట్‌లో కనిపించారు. ప్రస్తుతం పార్లమెంట్‌లో బ్జడెట్ సమావేశాలు జరుగుతున్నాయి. ప్రధాని మోదీతో ఢిల్లీ సీఎం ప్రత్యేక సమావేశం కోసం పార్లమెంట్‌కు వెళ్లారు. సమావేశాల విరామ సమయంలో ప్రధానిని కలవడానికి కేజీవ్రాల్ వెళ్లినట్లు సమాచారం. ఢిల్లీలో చెలరేగిన అల్లర్లు, కరోనా వైరస్‌కు సంబంధించి తీసుకొనే పలు జాగ్రత్తలపై కేజీవ్రాల్.. ప్రధానితో చర్చించారు. ఈశాన్య ఢిల్లీలో సీఏఏ, ఎన్ఆర్‌సీకి సంబంధించి.. వ్యతిరేక, అనుకూల వాదుల మధ్య జరిగిన అల్లర్ల కారణంగా.. 40 మందికి పైగా పౌరులు మరణించగా.. 200 మందికి పైగా ప్రజలు గాయపడ్డారు. ప్రపంచంలో దావానంలా విస్తరిస్తున్న మహమ్మారి కరోనా నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలకు సంబంధించి వీరిరువురి మధ్య చర్చ జరిగినట్లు సమాచారం. రెండు ప్రధాన సమస్యలపై ప్రధానితో చర్చించినట్లు సీఎం అరవింద్ కేజీవ్రాల్ తెలిపారు. ఢిల్లీ వయోలెన్స్, కరోనా వైరస్ వ్యాప్తికి సంబంధించి తీసుకోవాల్సిన ముందు జాగ్రత్త చర్యలకు సంబంధించి ప్రధానితో సమావేశమైనట్లు ఆయన తెలిపారు. ఢిల్లీలో శాంతియుత వాతావరణం నెలకొనేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా చర్యలు తీసుకోనున్నట్లు ఆయన తెలిపారు.

ఇళ్లలో చోరీలకు పాల్పడుతున్న దొంగ అరెస్ట్

తాళం వేసిన ఇళ్లే టార్గెట్

హైదరాబాద్,మార్చి3 (ఆర్ఎన్ఎ): నగరంలో వరసగా దొంగతనాలకు పాల్పడుతున్న ఓ దొంగను దక్షిణ మండల టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేశారు. తాళాలు వేసి ఉన్న ఇళ్లలో ముందుగానే రెక్కీ నిర్వహించి.. రాత్రి పూట ఎవరూ లేని సమయంలో దొంగలు ఇంటి తాళాలు తీస్తూ ప్రాణాలు కోల్పోయిన మూడవ డాక్టర్‌గా మియా నిలిచాడు. కరోనా నియంత్రణ కోసం వైద్య సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నది. ప్రత్యేక మాస్క్‌ల ద్వారా పేషెంట్లకు చికిత్సను అందిస్తున్నారు. మరో వైపు బీజింగ్‌లో కొత్త ఆదేశాలు జారీ చేశారు. కొరియా, ఇటలీ, ఇరాన్, జపాన్ దేశాల నుంచి వచ్చే వారికి 14 రోజుల పాటు క్వరెంటైన్‌కు పంపనున్నారు.

మరో డాక్టర్‌ని కాటేసిన కరోనా

వుహాన్ హాస్పటల్లో వైద్యుడు మృతి

బీజింగ్,మార్చి3(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్ వెలుగు చూసిన చైనాలోని వుహాన్ నగరంలో మరో వైద్యుడు ప్రాణాలు కోల్పోయాడు. వుహాన్ సెంట్రల్ హాస్పిటల్‌లో ఆప్తామాలజీ శాఖలో డిప్యూటీ డైరక్టర్‌గా చేస్తున్న మియా జాంగ్‌మింగ్ అనే డాక్టర్ ఇవాళ మరణించాడు. కరోనాతో పోరాటం చేస్తూ ఆయన ప్రాణాలు విడిచినట్లు పేర్కొన్నారు. ఆయన వయసు 57 ఏళ్లు. ఇటీవల మరణించిన డాక్టర్ లీ వెన్‌లియాంగ్‌కు స్నేహితుడే డాక్టర్ జాంగ్‌మింగ్. వుహాన్ సెంట్రల్ హాస్పటల్లో.. కరోనాతో యుద్ధం చేస్తూ ప్రాణాలు కోల్పోయిన మూడవ డాక్టర్‌గా మియా నిలిచాడు. కరోనా నియంత్రణ కోసం వైద్య సిబ్బంది నిరంతరం శ్రమిస్తున్నది. ప్రత్యేక మాస్క్‌ల ద్వారా పేషెంట్లకు చికిత్సను అందిస్తున్నారు. మరో వైపు బీజింగ్‌లో కొత్త ఆదేశాలు జారీ చేశారు. కొరియా, ఇటలీ, ఇరాన్, జపాన్ దేశాల నుంచి వచ్చే వారికి 14 రోజుల పాటు క్వరెంటైన్‌కు పంపనున్నారు.

సీఏఏపై యూఎన్ జోక్యం అంతర్గత వ్యవహారం

విదేశీయుల జోక్యానికి అవకాశం లేదన్న ప్రభుత్వం

న్యూఢిల్లీ, మార్చి3 (ఆర్ఎన్ఎ): పౌరసత్వ సవరణ చట్టం దేశ అంతర్గత వ్యవహారమని, ఈ అంశంలో విదేశీ జోక్యాన్ని అంగీకరించేది లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. సీఏఏపై జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు వద్ద ఐక్యరాజ్యసమితికి చెందిన మానవ హక్కుల మండలి పిటిషన్ వేసినట్లు తెలిసింది. సీఏఏపై కొనసాగుతున్న కేసుల్లో తమను కూడా ఓ పార్టీగా స్వీకరించాలని యూఎన్‌హెచ్‌ఆర్‌సీ అభ్యర్థించింది. ఈ నేపథ్యంలో విదేశాంగ శాఖ ప్రతినిధి రావీశ్ కుమార్ కొన్ని ట్వీట్స్ చేశారు. భారత పార్లమెంట్‌కు చట్టాలు చేసే సార్వభౌమాధికారం ఉన్నదన్నారు. ఇలాంటి అంశాల్లో విదేశీయులు జోక్యం కల్పించేకునే అవకాశం లేదన్నారు. సీఏఏకు రాజ్యాంగ నిబద్ధత ఉందన్నారు. రాజ్యాంగ విలువల ప్రకారమే ఆ చట్టాన్ని రూపొందించామన్నారు. భారత్ ప్రజాస్వామ్య దేశమని, చట్టం ప్రకారం నడుస్తుందని, దేశ న్యాయవ్యవస్థపై నమ్మకం ఉందని, సుప్రీంకోర్టు కూడా ఇదే తీర్పునిస్తుందని విశ్వాసంతో ఉన్నట్లు రావీశ్ కుమార్ తెలిపారు.

సోషల్ మీడియాను బ్యాన్ చేస్తారేమో

మోదీ నిర్ణయంపై శశిథరూర్ అనుమానాలు

న్యూఢిల్లీ, మార్చి3 (ఆర్ఎన్ఎ): సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ.. వచ్చే ఆదివారం నుంచి దానికి దూరంగా ఉంటానని ప్రకటించడం దేశ వ్యాప్తంగా చర్చనీయాంశంగా మారింది. మోదీ నిర్ణయాన్ని మార్చుకోవాలని వేలాదిమంది కోరుతున్నారు. మరోవైపు విపక్ష నేతలు కూడా ఈ విషయంపై స్పందించారు. 'ద్వేషాన్ని విడనాడు.. సోషల్ మీడియాను కాదు ' అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ విమర్శించిన సంగతి తెలిసిందే. తాజాగా మోదీ ప్రకటపై కాంగ్రెస్ పార్టీ సినియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి శశి థరూర్ కూడా స్పందించారు. దేశంలో సామాజిక మాధ్యమాలపై నిషేధం విధించే దిశగా వేస్తున్న తొలి అడుగ

ఇదే నడచిపోతున్న వైపరీత్యం...

నేటినిజం
బుధవారం 4-3-2020

ఇంతకాలం ఈ అక్రమ నిర్మాణాలను కూల్చివేయకపోవడం పట్ల న్యాయమూర్తులు వ్యక్తం చేసిన ఆగ్రహం ప్రభుత్వ నిర్వాహకుల పట్ల 'అభిశంసన'వంటిది. అక్రమ నిర్మాణాలను ప్రధానంగా మతం పేరుతో వెలసిన అనుమతి లేని కట్టడాలను కూల్చివేయాలన్న చిత్తశుద్ధి ప్రభుత్వానికి ఉందా? అని న్యాయమూర్తులు ప్రశ్నించారట! ఈ ప్రశ్నకు ప్రభుత్వం సమాధానం చెప్పవలసి ఉంది! ఈ పదేళ్లలో ఈ అక్రమ నిర్మాణాల సంఖ్య మరింతగా పెరిగిపోయి ఉండవచ్చునన్నది ఉన్నత న్యాయమూర్తులు చేసిన నిర్ధారణ! అక్రమంగా ఇళ్లను, భవనాలను ప్రాంగణాలను నిర్మించడం కేవలం తెలంగాణ రాజధాని నగరానికి కానీ, తెలంగాణ ప్రాంతానికి కానీ పరిమితమైన అంశం కాదు. దేశమంతటా వివిధ ప్రాంతాలలో లక్షల సంఖ్యలో అక్రమ నిర్మాణాలు జరిగిపోతుండడం బహిరంగ రహస్యం! హరిత నియమాలను అటవీ పరిరక్షణ నిబంధనావళిని నిర్లజ్జగా ఉల్లంఘిస్తున్న ప్రభుత్వేతర సంస్థలు దేశమంతటా అక్రమ భవనాలను, పారిశ్రామిక వాటికలను, పట్టణ వాటికలను నిర్మిస్తూనే ఉన్నాయి! విహార, వినోద యాత్రలను ప్రోత్సహించే పేరుతో విలాసవంతమైన హోటళ్లను, అతిథి గృహాలను నిర్మిస్తున్న 'బహుళ జాతీయ వాణిజ్య సంస్థలు' అటవీ ప్రాంతాన్ని ధ్వంసం చేస్తున్నాయి! హరిత న్యాయ మండలులు– గ్రీన్ ట్రిబ్యునల్–, ఉన్నత న్యాయస్థానాలు, సర్వోన్నత న్యాయస్థానం నిరంతరం ఈ అక్రమాలను అభిశంసిస్తున్నప్పటికీ ప్రభుత్వాలు మాత్రం "బధిరాంధక" ప్రవృత్తితో నిమ్మకు నీరెత్తినట్టు ఉండడం నడచిపోతున్న వైపరీత్యం...

స్థిరాస్తి రంగం–రియల్ ఎస్టేట్–లో భయంకరమైన అక్రమాలు జరిగిపోతుండడం ప్రభుత్వాల 'బధిరాంధక' ప్రవృత్తికి నిదర్శనం! ఈ అక్రమాలను సక్రమాలుగా మార్చడం ద్వారా ప్రభుత్వాలు కొంత ఆదాయాన్ని పొందుతున్నాయి. అపరాధ శుల్కం – పెనాల్టీ–చెల్లిస్తే చాలు. అక్రమ నిర్మాణాలు సక్రమ నిర్మాణాలుగా మారిపోతున్నాయి. ఈ ప్రక్రియ పేరు 'క్రమబద్ధీకరణ'.

దాదాపు అన్ని ప్రాంతాలలోను ఈ "క్రమబద్ధీకరణ" ప్రహసనం కొనసాగుతోంది. ప్రభుత్వాలు విడతలు విడతలుగా క్రమబద్ధీకరణ ప్రక్రియను ప్రకటిస్తున్నాయి. అందువల్ల అనుమతి లేకుండా అంతస్థుల భవనాలను నిర్మిస్తున్న వారికి ధీమా ఏర్పడి ఉంది.

అనుమతి లేకుండా నిర్మించిన భవనాలను, నిబంధనలకు వ్యతిరేకంగా నిర్మించిన భవనాలను ప్రభుత్వాలు కూల్చివేయబోవన్నది ఈ ధీమా! భవన ప్రాంగణంలో ఉండవలసిన ఖాళీ స్థలం ఉండకపోవడం, రెండు అంతస్థుల నిర్మాణానికి అనుమతిని పొంది నాలుగు అంతస్థులను నిర్మించడం, నాలుగు అంతస్థుల భవనానికి అనుమతి పొంది ఆరు అంతస్థులను నిర్మించడం అక్రమాలలో కొన్ని మాత్రమే! అక్రమాలను కనిపెట్టిన పురపాలక, నగరపాలక అధికార బృందంవారు ఆ అక్రమ నిర్మాణాలను కూల్చివేయడం లేదు.

అక్రమ నిర్మాతల వద్ద "అంతో ఇంతో పుచ్చుకొని" ఎఱగనట్టు అభినయిస్తున్నారు. ఈ అభినయ క్రీడలో అధికారులు, రాజకీయవేత్తలు, ప్రభుత్వ నిర్వాహకులు ఇతరేతర దళారీలు భాగస్వాములన్నది జరుగుతున్న ప్రచారం! ఈ "భాగస్వామ్యం" కారణంగానే 'లావాసా'వంటి విదేశీయ సంస్థలు 'మహారాష్ట్ర'లోని పూణే నగరం సమీపంలో సువిశాల పట్టణ వాటికలను నిర్మించి "విలాస, విహార, వినోదయాత్రా" పరిశ్రమను పెంపొందించగలిగారు, పడమటి కనుమలకు కన్నంపెట్టి భూగర్భంలో నీటి చుక్క మిగలకుండా ఎండగట్టగలిగారు! ఈ అక్రమ భాగస్వామ్యం వల్లనే నగరాలలోను, పట్టణాలలోను చెఱువులను, సరస్సులను, వాగులను పూడ్చివేసి ఇళ్లను కట్టేస్తున్నారు! చెఱువులు 'మరవపోయి' – పొంగి పొరలి– ప్రవహించే ప్రవాహాల దారిని నిరోధించి దురాక్రమించి ప్రవాహపథాన్ని ఇళ్ల ప్రాంగణాలుగా మార్చివేస్తున్నారు! చివరకు నదుల తీరాలను సైతం దురాక్రమించి ఇళ్లుకట్టేశారు! ఉత్తరఖండ్‌లోని కేదారనాథ్, బదరీనాథ్ తీర్థస్థల ప్రాంగణం భయంకరమైన "బురద వరదల"తో కూరుకొని పోవడానికి ఇలా నదీ తీరాలపై వెలసిన అక్రమ నిర్మాణాలు కారణం!! భాగ్యనగరంలో వరదలు విరుచుకొని పడడానికి కారణం కూడ ఇలాంటిదే...

సింగరేణిలో మళ్లీ సత్తాచాటుతాం: సిపిఐ

ఆదిలాబాద్,మార్చి3(ఆర్ఎన్ఎ): సింగరేణి కార్మికుల్లో సీపీఐ పార్టీకి చాలా బలముందని, వచ్చే ఎన్నికల్లో బలాన్ని చాటుతామని సిపిఐ జిల్లా కార్యదర్శి కలవేన శంకర్ అన్నారు. సింగరేణి గుర్తింపు ఎన్నికలను టీఆర్ఎస్ పార్టీ రాజకీయం చేసిందని విమర్శించారు. అందుకే సింగరేణి ఏర్పాటు నుంచి బలంగా ఉన్న సీపీఐ కార్మిక సంఘం పెద్దగా ప్రభావం చూపలేకపోయిందని పేర్కొన్నారు. రాబోయే ఎన్నికల్లో కార్మికుల్లో ఉన్న వ్యతిరేకత, అన్ని సంఘాల మద్దతుతో గత వైభవాన్ని చాటుతామన్నారు. తెలంగాణలో సీపీఐ పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. తెలంగాణలో కనీసం ఒక్క ఎమ్మెల్యే గెలవకపోవటం, అసెంబ్లీలో మా ప్రాతినిధ్యం లేకపోవటం దురదృష్టకరమన్నారు. ప్రస్తుతం నిజాయితీ రాజకీయాలు చెల్లుబాటు కావడం లేదని పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమం, తెలంగాణ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించిన సీపీఐకి తెలంగాణ ప్రజల్లో ప్రత్యేక స్థానం ఉందని తెలిపారు. రానున్న రోజుల్లో ప్రజాసమస్యలు, సంక్షేమ పథకాల అమల్లో లోపాలు ఎండగడుతూ ప్రజా పోరాటాలతో ప్రజల్లోకి తీసుకెళ్లి పరిష్కారం అయ్యేందుకు కృషి చేస్తామన్నారు. ఎన్సీఆర్, ఎన్పీఆర్‌ల చట్టాలతో దేశ ప్రజల్లో కేంద్రం భయాందోళనలు సృష్టిస్తోందని విమర్శించారు.

దివ్యాంగులకు అందని పెళ్లి ప్రోత్సాహకాలు

–పెండింగ్‌లోనే నిధులు

ఖమ్మం,మార్చి3(ఆర్ఎన్ఎ): దివ్యాంగులను వివిధ రంగాల్లో ప్రోత్సహించేందుకు.. వారు స్వయం శక్తితో ఎదిగేందుకు.. ఆర్థిక సహకారం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నా.. అవి పూర్తిస్థాయిలో వారికి అందడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. ఎవరైనా సకలాంగులు దివ్యాంగులను వివాహం చేసుకుంటే.. వారికి ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. అయితే ప్రభుత్వం నిధులు సకాలంలో విడుదల చేయకపోవడంతో లబ్దిదారులు ప్రోత్సాహకాల కోసం ఎదురుచూడాల్సి వస్తోంది. జిల్లాలో సుమారు 30వేలకు పైగా వికలాంగులు ఉన్నారు. వీరిని ఆర్థికంగా ప్రోత్సహించడంతో పాటు వికలాంగులను సకలాంగులు పెళ్లి చేసుకుంటే ప్రభుత్వం ప్రోత్సాహకాలు అందిస్తోంది. అయితే కొన్నేళ్లుగా వికలాంగులకు సబ్సిడీ రుణాలతోపాటు వివాహ ప్రోత్సాహకాలు సక్రమంగా అందడం లేదు.

దీంతో ప్రభుత్వ సహాయం కోసం దివ్యాంగులు కళ్లు కాయలు కాసేలా ఎదురుచూస్తున్నారు. నిధులు విడుదలయ్యాయని, వాటిని త్వరలోనే అందిస్తామని అధికారులు పేర్కొంటున్నారు. శారీరకంగా అంగవైకల్యం ఉన్నా ప్రతిభ కనబరుస్తూ పలు రంగాల్లో దూసుకుపోతున్న దివ్యాంగులకు ప్రభుత్వం నుంచి అందే సాయం కోసం మాత్రం ఎదురుచూపులు తప్పడం లేదు. అంగవైకల్యం ఉన్నా.. వారితో జీవితం పంచుకునేందుకు సకలాంగులు ముందుకొచ్చి వారిని వివాహం చేసుకుంటున్నారు. వీరిని ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ప్రోత్సాహకాల పేరుతో ఆర్థికంగా ఆదుకుంటూ వస్తోంది. అయితే గత మూడేళ్లుగా దివ్యాంగులను వివాహం చేసుకున్న వారికి అందించే ప్రోత్సాహక నిధులను మాత్రం సక్రమంగా అందించడం లేదు.

ఈ నిధులను రెట్టింపు చేసిన ప్రభుత్వం వాటిని విడుదల చేయకపోవడంతో జిల్లాలోఅర్హులు ప్రోత్సాహకాల కోసం ఎదురుచూస్తున్నారు. వికలాంగులను అన్ని విధాలా ఆదుకునేందుకు ప్రభుత్వం అన్ని చర్యలు చేపట్టింది. సబ్సిడీ రుణాలతోపాటు వికలాంగులను ఎవరైనా సకలాంగులు పెళ్లి చేసుకుంటే వారికి ప్రోత్సాహకాలను అందిస్తూ వచ్చింది. దీంతో వికలాంగులకు కూడా ఒక అండ దొరికినట్లయ్యేది. 2018 మార్చి నెలకు ముందు వరకు ప్రభుత్వం వికలాంగులను వివాహం చేసుకున్న సకలాంగులకు రూ.50వేల వరకు ప్రోత్సాహకాన్ని అందించేది. అయితే 2018 మార్చి 28వ తేదీ నుంచి వికలాంగులను పెళ్లి చేసుకున్న సకలాంగులకు ప్రోత్సాహకం కింద రూ.లక్ష చొప్పున అందించాలని నిర్ణయించింది. అయితే ప్రోత్సాహకాలను పెంచినప్పటికీ వాటిని అందించకపోవడంతో ఈ పథకం కింద దరఖాస్తు చేసుకున్న అర్హులైన వారికి ఎదురుచూపులు తప్పడం లేదు. వికలాంగులను వివాహం చేసుకున్న వారికి అందించే ప్రోత్సాహకాలు కొంత కాలంగా పెండింగ్‌లో ఉన్నాయి. సకాలంలో నిధులు విడుదల కాక ప్రోత్సాహకాలు అందించలేకపోయారు. త్వరలోనే దరఖాస్తు చేసుకున్న లబ్దిదారులకు వాటిని పంపిణీ చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు అధికారులు వివరించారు.

ఇంటర్ పరీక్షల్లో నిముషం నిబంధన

గంట ముందే కేంద్రాకలు చేరుకోవాలని సూచన

ఆదిలాబాద్,మార్చి3(ఆర్ఎన్ఎ): జిల్లాలోని ఇంటర్మీడియెట్ చదువుతున్న విద్యార్థులకు బుధవారం నుంచి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నాయి. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా అధికారులు తెలిపారు. పరీక్షలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నామన్నారు. విద్యార్థులు పరీక్ష కేంద్రాలకు కనీసం గంట ముందు కేంద్రాలకు చేరుకోవాలని సూచిస్తున్నారు. నిముషం ఆలస్యం అయినా కేంద్రంలోకి అనుమతి లేదని హెచ్చరించారు.పరీక్షలకు హాజరుకానున్న విద్యార్థులకు ఈనెల 4 నుంచి 18వరకు పరీక్షలు నిర్వహించనున్నారు. ఇంటర్ పరీక్ష కేంద్రాలున్న ప్రాంతాల్లో 144 సెక్షన్ అమల్లో ఉంటుంది. కేంద్రాల వద్ద ఎవరైనా గుమిగూడినా, పరీక్షకు ఇబ్బందులు సృష్టించినా పోలీసులు చర్యలు తీసుకుంటారు.

అలాగే పరీక్ష కేంద్రాలకు దగ్గరలో ఉన్న జిరాక్స్ సెంటర్‌లను మూసి ఉంచనున్నారు. గత ఏడాది నార్నూర్‌లో ఇంటర్ పేపర్ అవుట్ అయిన నేపథ్యంలో ఈ ఏడాది అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రశ్నాపత్రాలను సీసీ కెమెరాల ముందు మాత్రమే ఓపెన్ చేయనున్నారు. ప్రతీ పరీక్ష కేంద్రం వద్ద పోలీసుల బందోబస్తు ఉంటుంది.పరీక్ష కేంద్రాల్లో పనిచేసే సిబ్బందికి సైతం సెల్‌ఫోన్లను అనుమతించరు.

ఒక్క సీఎస్ మాత్రమే అది పరిమిత కాలపరిమితితో సెల్‌ఫోన్ వాడవచ్చు. విద్యార్థులు అటెండెన్స్ మెసేజ్ కోసమే సెల్‌ఫోన్ ఉపయోగించవచ్చు. మిగతా సిబ్బంది సెల్‌ఫోన్ తీసుకువస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లా నుంచి ఇంటర్ ప్రథమలో 10380 మంది, ఒకేషనల్ కోర్సులో 1125 మంది, ఇంటర్ ద్వితీయ సంవత్సరంలో 7681 మంది, ఒకేషనల్‌లో 805 మంది, మొత్తం 19991 మంది విద్యార్థులు ఈ ఏడాది ఇంటర్ పరీక్షలకు హాజరుకానున్నారని తెలిపారు.

పరీక్షలు ప్రతి రోజు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు నిర్వహించనున్నారు. ఈ ఏడాది కూడా విద్యార్థులకు పరీక్ష సమయం తర్వాత ఒక్క నిమిషం ఆలస్యంగా వచ్చినా కేంద్రాల్లోకి అనుమతించరు. జిల్లాలో బుధవారం నుంచి నిర్వహించనున్న పరీక్షలకు సంబంధించి 31 కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఈ ఏడాది ఒక్క విద్యార్థి కూడా నేలపై కూర్చొని పరీక్ష రాయకుండా చర్యలు తీసుకున్నారు. పరీక్ష కేంద్రాల్లో విద్యార్థులకు మినరల్ వాటర్‌ను సరఫరా చేయనున్నారు. ఎండలను దృష్టిలో పెట్టుకొని ఏఎన్ఎంలను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. పరీక్ష కేంద్రాలకు నిర్ణీత సమయాలకు ప్రత్యేకంగా విద్యార్థుల కోసం బస్సులు నడపాలని ఆర్టీసీ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందు కోసం ఆర్టీసీ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

6న చార్మినార్ వద్ద 5కే, 2కే రన్..

హైదరాబాద్, మార్చి 3: మహిళా భద్రత కోసం రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన షీ టీమ్స్ జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చుకున్నాయని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ అంజనీకుమార్ అన్నారు. మహిళా దినోత్సవంతో పాటు షీ టీమ్స్ ఐదేండ్లు పూర్తిచేసున్న సందర్భంగా షీ టీమ్స్ ఆధ్వర్యంలో మహిళా భద్రతకు సంబంధించిన పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని సీపీ వెల్లడించారు. ఇందులో భాగంగా ఈ నెల 6న చార్మినార్ వద్ద ఉదయం 5.30 గంటలకు షీ టీమ్స్ ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5కే, 2కే రన్‌కు సంబంధించిన పోస్టర్, టీ షీర్ట్స్, మెడల్స్‌ను సీపీ అంజనీకుమార్, అదనపు కమిషనర్లు అనిల్‌కుమార్, చౌవాన్, జాయింట్ సీపీ తరుణ్ జోషి, రమేష్‌రెడ్డిలతో కలిసి సోమవారం కమిషనరేట్ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ చార్మినర్ వద్ద జరిగే ఈ కార్యక్రమానికి రాష్ట్ర హోం మంత్రి, మహమూద్ అలీ, డీజీపీ మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథులు హాజరవుతున్నారని, మహిళలు, యువతులు అధిక సంఖ్యలో రన్‌లో పాల్గొనాలని సూచించారు. అదే రోజు సాయంత్రం కోఠి ఉమెన్స్ కాలేజీలో ఈస్ట్‌జోన్ జాయింట్ సీపీ రమేష్‌రెడ్డి నేతృత్వంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. షీ టీమ్స్‌కు ఈ ఏడాది రెండు నెలల వ్యవధిలో 90 మందిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకొని కేసులు నమోదు చేసిందని, 270 మందికి కౌన్సెలింగ్ ఇచ్చి పంపించారని సీపీ వివరించారు. మహిళల భద్రత కోసం తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక దృష్టితో ముందుకెళ్తుందని ఆపదలో ఉన్న మహిళలు డయల్ 100, హాక్ ఐ, అందులో ఉన్న ఎస్‌వోఎస్ బటన్‌లు ఉపయోగించుకోవాలన్నారు. రన్‌లో పాల్గొనే వారు తమ పేర్లను హాక్‌భవన్‌లోని భరోసా కేంద్రంలో 5వ తేదీన నమోదు చేసుకొవాలని, ఇదంతా ఉచితమేనని సీపీ సూచించారు.

భారత్‌కు చేరుకున్న కరోనా

హైదరాబాద్, మార్చి 3:అనుకున్నంతా అయ్యింది. ఎంతగా భయపడుతున్నామో..ఎంతగా జాగ్రత్తగా ఉంటున్నా..కరోనా భారత భూభాగంలోకి రానే వచ్చింది. ప్రపంచ దేశాలకు పాకుతుఏన్న కరోనా మనదేశంలోకి రాకుండా ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా లాభం లేకుండా పోయింది. ఇప్పటికే ప్రపంచమంతా కరోనా వైరస్ దెబ్బకి గజగజ వణికిపోతోంది. భారతదేశంలో కూడా రెండు కొత్త పాజిటివ్ కేసులు నమోదు అయ్యాయి. అందులో ఒకటి తెలంగాణలో నమోదైంది. ఈ భయంకర వ్యాధికి మందు కనిపెట్టేందుకు ప్రపంచ శాస్త్రవేత్తలు తీవ్రంగా కృషి చేస్తున్న తరుణంలో మరణమృదంగం మోగుతోంది. ఇప్పటికే వేలాదిమంది ఈ వ్యాధికి బలయ్యారు. ఇప్పుడు ఈ ఇద్దరితో మరెందరికి ఈ వ్యాధి సోకిందన్న భయం వెన్నాడుతోంది. చైనాలో పుట్టిన ఈ మహమ్మారి కరోనా వైరస్ ప్రపంచాన్ని వణికిస్తున్న సంగతి తెలిసిందే. గత కొన్ని రోజులుగా చైనాను అతలాకుతలం చేస్తున్న ఈ వైరస్ క్రమంగా ప్రపంచ దేశాలకు విస్తరిస్తోంది. రోజురోజుకి కరోనా వైరస్ కాటేసిన వారి సంఖ్య పెరిగిపోతోంది. ఇప్పటికే కరోనా బారిన పడి దాదాపు రెండు వేల మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కాగా ఇప్పుడు హైదరాబాద్ గాంధీ ఆసుపత్రి లో కరోనా బారిన పడిన వ్యక్తి చికిత్స తీసుకోవడం అందర్నీ భయ భ్రాంతులకు గురి చేస్తుంది.బెంగళూరులోని ఓ సాఫ్ట్‌వేర్ కంపెనీలో పని చేస్తున్న 24 ఏళ్ల యువకుడు.. ఫిబ్రవరి 15న దుబాయ్ వెళ్లాడు. కంపెనీ పని నిమిత్తం దుబాయ్ వెళ్లిన ఆ ఉద్యోగి.. ఇతర దేశాలు, ప్రాంతాలకు చెందిన వ్యక్తులతో కలిసి అక్కడ పని చేశాడు. ఫిబ్రవరి 20న తిరిగి బెంగళూరుకు చేరుకున్నాడు. 27న జ్వరం రావడంతో.. బెంగళూరు నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. అదే రోజు సికింద్రాబాద్ అపోలో ఆస్పత్రిలో చేరాడు. డాక్టర్లు ట్రీట్‌మెంట్ చేసినప్పటికీ జ్వరం తగ్గకపోవడంతో గాంధీ ఆస్పత్రిలోని ఐసోలేషన్ వార్డులో టెస్టులు చేయించుకోవాలని సూచించారు. దీంతో మార్చి 1న సాయంత్రం 5 గంటలకు సాఫ్ట్‌వేర్ ఉద్యోగి.. గాంధీ ఆస్పత్రిలో చేరాడు. అతనికి కరోనా టెస్టులు చేయగా పాజిటివ్‌గా ఫలితం వచ్చిందని గుర్తించారు. ఈ దశలో రాష్ట్రంలో కరోనా వైరస్ నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటున్నామని వైద్యారోగ్య శాఖ మంత్రి ఈటల రాజేందర్ స్పష్టం చేశారు. ఆరోగ్య శాఖ అధికారులతో ఈటల రాజేందర్ సమావేశమై కరోనా వైరస్ నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఇక గాంధీ ఆస్పత్రిలోని ఐసోలేషన్ వార్డులో అడ్మిట్ అయిన సాఫ్ట్‌ఎర్ ఉద్యోగి ఆరోగ్య పరిస్థితిపై కూడా మంత్రి చర్చించారు. ఈ విపత్తును ఎదుర్కొనేందుకు ప్రపంచ దేశాలన్నీ కలిసికట్టుగా పనిచేయాల్సి ఉంది. లేకుంటే మారణహోమం తప్పేలా లేదు. ప్రపంచాన్ని భయోత్పాతంలో ముంచే సిన కరోనా ఉధృతి క్రమంగా తగ్గుముఖం పడుతున్నట్టు కనిపిస్తున్నా దాని ప్రభావం ఇప్పుడిప్పుడే తొలిగేలా లేదు. కరోనా కేసులు 70వేలకు మించినా మరణాల సంఖ్య ప్రస్తుతానికి దాదాపు రెండువేలుకు మించింది. కొత్తకేసుల సంఖ్య తగ్గుతున్నట్టు ప్రపంచ ఆరోగ్యసంస్థ కూడా భరోసా ఇస్తోంది. ఇతర కరోనా వైరస్‌లతో పోల్చితే కొవిడ్–19 అంత ప్రమాదకారి కాదని కూడా ఇది చెబుతున్నది. నమోదవుతున్న మరణాల్లో కూడా అత్యధికులు వృద్ధులే ఉండటానికి ఊపిరితిత్తులపై ఈ వైరస్ చూపే ప్రభావం కారణం. కరోనా వైరస్‌ను పసిగట్టడం, అడ్డుకోవడంలో చైనా విఫలం కావడం వల్లనే ప్రపంచానికి సవాల్‌గా మారింది. ఇప్పటికీ వ్యాధి నియంత్రణ, తీవ్రతల విషయంలో చైనా నిజాలు చెప్పడం లేదన్న అనుమానాలూ ఉన్నాయి. చైనా దాటి కరోనా చాలా దేశాలకు పాకిపోయిన కారణంగా ఇప్పుడప్పుడే ప్రపంచానికి ఈ ఉపద్రవం తప్పి పోయినట్టు గా భావించలేం. ఈ వైరస్ విషయంలో తొలినాళ్ళలో నిర్లక్ష్యాన్నీ, రహస్యాన్నీ పాటించకుండా, సకాలంలో స్పందించి, పారదర్శకంగా ఉండివుంటే చైనా శక్తిసామర్థ్యాలరీత్యా నియంత్రణ ఇంత సమస్యాత్మక మయ్యేది కాదు. రహస్య జీవాయుధ ప్రయోగాలే కరోనాకు కారణమనీ, గబ్బిలాలపై ప్రయోగాలే ఈ దుస్థితిని తెచ్చాయనన్న అనుమానాలు కూడా ప్రచారం అయ్యాయి. దీనికతోడు చైనా ప్రజల ఆహార అలవాట్లపై ప్రపంచవ్యాప్తంగా విమర్శలు వచ్చాయి. మొత్తంగా ఇప్పుడు కరోనా కారణంగా చైనా ఆర్థికంగా దెబ్బతిన్నది. పదినగరాలు, వేలాది ఫ్యాక్టరీలు మూతబడిన కారణంగా చైనా సరఫరాలమీద ఆధారపడిన దేశాలన్నీ ఆర్థిక సమస్యలు ఎదుర్కొంటున్నాయి. గోమూత్రం, ఆవు పేడతో కరోనా వైరస్‌ను తరిమివేయ వచ్చునని అసోం బీజేపీ ఎమ్మెల్యే సుమన్ హరిప్రియ చెప్పారు. నిజానికి ఇది పరిశుభ్రతకు సంబంధించిన విషయం. ఇళ్లు, పరిసరాలు పరిశుభ్రంగా ఉన్నాన్నాళ్లు మనకు రోగాలు దరిచేరవు. ఆవు పేడ చాలా ప్రయోజనకరమైనదని అందరికి తెలుసు. క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు గోమూత్రం, ఆవుపేడను వినియోగిస్తున్నారు. అదే విధంగా గోమూత్రం, ఆవు పేడతో కరోనాను కూడా తరిమేయవచ్చని ఆమె అన్నారు. ఆవు పేడ చల్లిన 5 కిలోమీటర్ల వరకు దాని ప్రభావం కనిపిస్తోందని వైద్యులు కూడా చెప్పారు. పురాతన కాలంలో సాధువులు గో మూత్రం, పాలు, తేనే కలిసి తీసుకొనేవారని ఆమె గుర్తుచేశారు. పంచామృతం తీసుకోవడం వల్ల వారు వేలాది సంవత్సరాలు జీవించారని చెప్పారు. గో మూత్రం, ఆవు పేడను చాలారకాల మందుల్లో వూర్వీకులు వాడేవారని గుర్తుచేసుకున్నారు. అప్పట్లో ఆశ్రమాల్లో ఆవులు ఉండేవని.. వాటితో ఆరోగ్యానికి కావాల్సిన మందులు తయారుచేసేవారని చెప్పారు. అయితే ఇప్పటి కిప్పుడు ఇదే మందని చెప్పడానికి లేదు. దీనిపై పరిశోధనాలు జరగాలి. ఈలోగా దేశంలో కరోనాను ఎదుర్కొనేలా కఠిన చర్యలకు దిగాలి.

పసుపు రైతులపై కరోనా దెబ్బ

ఎగుమతులు నిలిచిపోవడంతో పెరుగుతున్న నిల్వలు దిగుబడులు పెరగడంతో తగ్గిన మార్కెట్ ధరలు

నిజామాబాద్,మార్చి3(ఆర్ఎన్ఎ): ప్రాణాంతకమైన 'కరోనా'వైరస్ ప్రభావం పసుపు ఎగుమతులపై తీవ్ర ప్రభావం చూపుతోంది. చైనాకు ఎగుమతులు నిలిచిపోవడం, దీనికి తోడు దేశీయ మార్కెట్‌లో పాత నిల్వలు పేరుకుపోవడంతో ఈ సీజన్‌లో పసుపు ధర పూర్తిగా పతనమైందని మార్కెట్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఇక్కడినుంచి పసుపు అత్యధికంగా ఇరాన్ దేశానికి ఎగుమతి అవుతుంది. అలాగే ఐరోపా దేశాలతో పాటు, చైనాకు కూడా పసుపు ఎగుమతి అవుతుంది. ప్రధానంగా ఇరాన్‌లో పరిస్థితులు బాగా లేకపోవడం మరో పక్క చైనాలో కరోనా వైరస్ వల్ల ఏర్పడిన సంక్షోభం కారణంగా ఎగుమతులు పూర్తిగా పడిపోవడంతో దేశీయ మార్కెట్‌లో ధర తగ్గిపోయిందని మార్కెట్ వర్గాలు అంటున్నాయి. పసుపు పాత నిల్వలు కూడా భారీగా పేరుకు పోయాయని వ్యాపారులు చెబుతున్నారు. దేశ వ్యాప్తంగా సుమారు 25 లక్షల క్వింటాళ్ల వరకు పసుపు నిల్వలున్నాయని అంచనా వేస్తున్నారు. ఒక్క నిజామాబాద్ మార్కెట్ పరిధిలోనే సుమారు 3 లక్షల క్వింటాళ్ల పసుపు కోల్డ్ స్టోరేజీల్లో ఉన్నట్లు మార్కెటింగ్ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. ఇందులో గత ఏడాదితోపాటు అంతకు ముందు సీజనుకు సంబంధించిన పసుపు కూడా ఉంటుందని చెబుతున్నారు.నుపు ధర పతనమై క్వింటాలుకు కనిష్టంగా రూ.3,800 చేరడంతో అన్నదాతలు కన్నీళ్లు పెట్టుకుంటున్నారు. ప్రస్తుతం నిజామాబాద్ మార్కెట్‌కు పసుపు రాక ఊపందుకుంది. విదేశాలకు పసుపు పంట ఎగుమతి తగ్గింది. ముఖ్యంగా కరోనా వైరస్ ప్రభావంతో చైనాకు ఎగుమతులు నిలిచిపోయాయి. అలాగే అత్యధికంగా కొనుగోలు చేసే ఇరాన్ కూడా సంక్షో భంలో ఉంది. దేశీయ మార్కెట్‌లోనూ డిమాండ్ తక్కువగా ఉంది. దీంతో ధర పెట్టలేకపోతున్నామని వ్యాపారులు చెబుతున్నారు. అలాగే మహారాష్ట్రలో పసుపు విస్తీర్ణం పెరగడంతో పంట ఎక్కువగా వస్తోంది. డిమాండ్, సరఫరాకు తేడా ఉండటంతో ధర తగ్గుతోంది. ఈ కారణంగా వ్యాపారులు పసుపు ధర పూర్తిగా తగ్గించారు. గతేడాది కంటే క్వింటాలుకు రూ.వెయ్యి నుంచి రూ.1,500 వరకు వ్యాపారులు తగ్గించి కొనుగోలు చేయడంతో పసుపు రైతులు తీవ్ర ఆందోళనలో ఉన్నారు. గత ఏడాది సగటు ధర క్వింటాలుకు 5,500 వరకు పలికింది.

భారత్ పర్యటనకు దక్షిణాఫ్రికా జట్టు ప్రకటన

డుప్లెసిస్ పునరాగమనం

కేప్‌టౌన్,మార్చి3 (ఆర్ఎన్ఎ): త్వరలో భారత్‌లో పర్యటించనున్న దక్షిణాఫ్రికా క్రికెట్ జట్టును ప్రకటించారు. ఈ పర్యటనలో ప్రొటీస్ జట్టు.. ఇండియాతో మూడు వన్డేలు ఆడనుంది. మార్చి 12 నుంచి ప్రారంభవనున్న తొలి వన్డేతో సిరీస్ ప్రారంభమవుతుంది. కాగా, ఈ సిరీస్‌కు సంబంధించి క్రికెట్ సౌతాఫ్రికా(సీఎస్ఏ) 15 మంది ఆటగాళ్లతో కూడిన జట్టు జాబితా ప్రకటించింది. ఈ సిరీస్‌తో మాజీ కెప్టెన్ ఫాఫ్ డుప్లెసిస్ పునరాగమనం చేయనున్నాడు. అతనితో పాటు రాస్సీ వాన్ డెర్ డస్సెన్ కూడా ఇండియాతో జరిగే వన్డే సిరీస్‌కు ఎంపికయ్యారు. వీరిద్దరూ ఆస్ట్రేలియాతో సిరీస్‌కు ఎంపికవ్వలేదు. లెఫ్ట్ ఆర్మ్ స్పిన్నర్ జార్జ్ లిండే.. ఇండియాతో జరిగే వన్డే సిరీస్‌తో వన్డేల్లో ఆరంగేట్రం చేయనున్నాడు. మొదటి మ్యాచ్ 12న ధర్మశాలలో జరగనుండగా.. రెండో మ్యాచ్ 15న లక్నోలో, మూడో మ్యాచ్ 18న కలకత్తాలో జరగనున్నది. కాగా, డుప్లెసి రాకతో దక్షిణాఫ్రికా బ్యాటింగ్ ఆర్డర్ బలపడుతుందనడంలో సందేహం లేదు. పేస్ బౌలర్ కాగిసో రబాడా గాయం కారణంగా జట్టుకు దూరమయ్యాడు. భారత్‌లో.. ఆతిథ్య జట్టును ఎదుర్కోవడం చాలా కష్టం. భారత్ చాలా పటిష్టమైన జట్టు. మా జట్టు కూడా అన్ని విభాగాల్లో సమతూకంగా ఉంది. ఈ సిరీస్‌లో మంచి ప్రదర్శన కనబరుస్తామని జట్టు సెలక్టర్ లిండా జోండి అన్నారు.

దక్షిణాఫ్రికా జట్టు: క్వింటన్ డీ కాక్(కెప్టెన్, వికెట్ కీపర్), టెంబా బావుమా, రాస్సీ వాన్ డెర్ డస్సెన్, ఫాఫ్ డుప్లెసిస్, కైల్ వెరైన్, హెన్రిచ్ క్లాసెన్, డేవిడ్ మిల్లర్

కరోనా వ్యాప్తి వార్తలతో ఎపి సర్కార్ అప్రమత్తం

తిరుపతి రుయాలో బాధితుడికి కరోనా లక్షణాలు లేవని నిర్ధారణ

రాష్ట్రంలో 24గంటల కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు

విశాఖలో ప్రత్యేక ఆస్పత్రి ఏర్పాటుకు సన్నాహాలు

అమరావతి,మార్చి3(ఆర్ఎన్ఎ): కరోనా వైరస్‌పై ఎపి రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తంఅయ్యింది. తెలంగాణలో కరోనా కేసు నమోదు కావడంతో ప్రభుత్వం దానిని ఎదుర్కొనేందుకు సిద్ధం అయ్యింది. రాష్ట్రంలో ఈ వైరస్ నియంత్రణ చర్యలు చేపట్టినట్టు వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి డాక్టర్ కేఎస్ జవహర్‌రెడ్డి తెలిపారు. ఇప్పటివరకు వివిధ దేశాల నుంచి వచ్చిన 263 మంది ప్రయాణికులకు వైద్య పరీక్షలు నిర్వహించి పరిశీలనలో ఉంచామని, వారిలో 50 మందిని ఇంటిలోనే ఉంచి పరిశీలిస్తున్నట్టు తెలిపారు. మిగతా 211 మంది 28 రోజుల పరిశీలనా కాలాన్ని పూర్తి చేసుకున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో 24గంటల కంట్రోల్ రూమ్, టోల్‌ఫ్రీ నంబర్లు ఏర్పాటు చేశామని, వైద్యులను అప్రమత్తం చేయడంతో పాటు ప్రతి జిల్లాలోని బోధనాసుపత్రి, జిల్లా ఆస్పత్రుల్లో బాధితులకు ప్రత్యేక వార్డులు ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ప్రజలు ఆందోళన చెందాల్సిన పని లేదని, ఈ వైరస్ పలు దేశాలను వణికిస్తున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఆరోగ్య సలహాలను పాటించాలని కోరారు. తిరుపతి రుయా ఆస్పత్రిలో కరోనా లక్షణాలతో చేరిన తైవాన్ వాసికి వైరస్ లేదని తేల్చారు. మూడు రోజుల క్రితం కోవిడ్-19 అనుమానిత లక్షణాలతో తిరుపతి రుయా ఆస్పత్రిలో చేరిన తైవాన్ వాసిని ప్రత్యేక ఐసోలేషన్ వార్డులో ఉంచి చికిత్స అందిస్తున్నారు. అతడి నుంచి సేకరించిన నమూనాలను పరీక్షల నిమిత్తం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి పంపారు. ఫలితాల్లో వైరస్ లక్షణాలు లేవని వైద్యులు నిర్ధారించారు. కోవిడ్-19 నెగిటివ్ రావడంతో అతడిని డిశ్చార్జ్ చేస్తామని రుయా వర్గాలు చెప్పాయి. సాధారణంగా కొవిడ్-19 పాజిటివ్ అయితే బాధితుడు ముందుగా అక్యూట్ రెస్పిరేట్రీ డిస్టెస్ సిండ్రోమ్‌కు గురవుతాడు. తద్వారా అకస్మాత్తుగా ఊపిరితిత్తులు వ్యాకోచిస్తాయి. ఒక్కోసారి పూర్తిగా విఫలమవుతాయి. ఆఖరికి గాలి పీల్చుకోవడం కూడా కష్టమైపోయి అకస్మాత్తుగా మరణం సంభవిస్తుంది. అయితే రుయాలో ఉన్న తైవాన్ వాసికి అలాంటి లక్షణాలు ఏవీ లేవని డాక్టర్లు తెలిపారు. శనివారం ఆస్పత్రిలో చేరిన సమయంలో జలుబు, దగ్గుతో ఉన్నాడని, ప్రస్తుత దగ్గు కూడా పూర్తిగా తగ్గిందని వైద్యులు స్పష్టం చేశారు. ఐసోలేషన్ వార్డులోకి వెళ్లే వైద్యులు, సిబ్బంది ప్రత్యేక డ్రెస్‌కోడ్ అవలంభిస్తున్నారు. తిరుపతి రుయాలో చేరిన తైవాన్ వాసికి కరోనా వైరస్ సోకలేదని వైద్య నివేదికలో తేలింది. దీంతో అతనితో కలిసి పనిచేసిన సహచరులు ఊపిరిపీల్చుకున్నారు. జలుబు, దగ్గు, జ్వరంతో పాటు శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది ఉంటే మాస్కు ధరించి తక్షణమే ప్రభుత్వ ఆస్పత్రులకు వెళ్లి వైద్యులను సంప్రదించాలి. తుమ్ములు లేదా దగ్గు వస్తున్నప్పుడు రుమాలు గానీ లేదా టిష్యూ పేపర్‌తో ముక్కు,నోటిని కప్పి ఉంచుకోవాలి. చేతులను తరచుగా సబ్బుతో శుభ్రం చేసుకోవాలి. విదేశాల నుంచి వచ్చిన వారు వైరస్ లక్షణాలున్నా లేకపోయినా ఖచ్చితంగా 28 రోజుల పాటు వైద్యుల పరిశీలనలో ఉండాలి. ఇతర కుటుంబ సభ్యులతో కలవకూడదు. వైద్య పరిశీలనలో ఉన్న వారి వద్దకు సందర్శకులను అనుమతించ కూడదు. అవసరమైతే తప్ప జన సమ్మర్థం ఉండే బహిరంగ ప్రదేశాల్లో తిరగకూడదు. ఏదైనా సమాచారం అవసరమైతే కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేయాలని సూచించారు.

వైరస్ విషయంలో రాష్ట్ర ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఉప ముఖ్యమంత్రి ,వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి ఆళ్ల నాని పేర్కొన్నారు. వైద్య, ఆరోగ్య శాఖ ఉన్నతాధికారులతో కోవిడ్‌పై సమీక్షించి, అప్రమత్తం చేశారు. తెలంగాణలో కోవిడ్ కేసులు నమోదు కావటంతో రాష్ట్రంలో ముందస్తు చర్యలను చేపట్టాలని ఆదేశించారు. ప్రత్యేకంగా నోడల్ ఆఫీసర్‌ను నియమించామని, విశాఖపట్నంలోని చెస్ట్ హాస్పిటల్‌ను నోడల్ కేంద్రంగా ఏర్పాటు చేశామని వెల్లడించారు. జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రులు, బోధనాస్పత్రుల్లో ప్రత్యేకంగా ఐసోలేటెడ్ వార్డులు ఏర్పాటు చేయటంతోపాటు, వెంటిలేటర్లు, మాస్క్‌లు, మందులు ఏర్పాటు చేశామన్నారు. కాగా కోవిడ్‌పై ఐదు జిల్లాల స్థాయిలో ఏర్పాటు చేసిన ర్యాపిడ్ రెస్పాన్స్ టీమ్‌తో హెల్త్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణమోహన్ తిరుపతిలో సమీక్షించారు. సోషల్ మీడియాల్లో వదంతులను ప్రజలెవరూ నమ్మవద్దని సూచించారు.

నేడు ప్రైవేట్ రంగంలో జాబ్‌మేళా

హైదరాబాద్,మార్చి3(ఆర్ఎన్ఎ): నిరుద్యోగులకు ప్రైవేట్ రంగంలోని ఉద్యోగావకాశాలు కల్పించేందుకు బుధవారం 5నమినీ జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు హైదరాబాద్ జిల్లా ఉపాధి కల్పన అధికారి లక్ష్మణ్‌కుమార్ తెలిపారు. రిలయన్స్ జియోలో డిజిటల్ సేల్స్ స్పెషలిస్ట్, ఈసీఎస్ ఫైనాన్సియల్ సర్వీసెస్‌లో ఫ్రంట్ ఆఫీస్ తదితర ఉద్యోగావకాశాలను కల్పించనున్నారు. నాలుగు కంపెనీల్లో 190 ఉద్యోగాల భర్తీకి ఈ మేళాను నిర్వహించనున్నామన్నారు. జీవీకే ఈఎంఆర్‌ఐ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పార్థివ వాహన డ్రైవర్ల నియామకానికి ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ప్రోగ్రాం మేనేజర్ ఎస్‌కే జాన్ తెలిపారు. ఆసక్తి ఉన్న వారు డ్రైవింగ్ లైసెన్స్, ఒరిజినల్ సర్టిఫికెట్లతో కింగ్‌కోఠిలోని 108 కార్యాలయంలో హాజరుకావాలని సూచించారు.

టమాటా రైతులను ఆదుకుంటాం

ప్రభుత్వమే కొనుగోలు చేసేలా చర్యలు

ఆహార పంటలకు గిట్టుబాటు ధరలు

ప్రతి రోజూ అన్ని మార్కెట్లలో ధరల పరిశీలన

అమరావతి,మార్చి3(ఆర్ఎన్ఎ): టమాటను మార్కెటింగ్ శాఖ ద్వారా కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించింది.ఎక్కడైతే ధరలు తక్కువగా ఉన్నాయో నేరుగా ప్రభుత్వమే కొనుగోలు చేసి రైతుబజార్లలో విక్రయించనుంది. రైతులకు మేలు జరిగేలా ప్రభుత్వమే జోక్యం చేసుకుని వినియోగదారులకు అందించేలా చర్యలు తీసుకుంటోంది. ఈ మేరకు వ్యవసాయశాఖ మంత్రి కన్నబాబు కూడా స్పష్టత ఇచ్చారు. స్థానిక మార్కెట్ పరిస్థితులను బట్టి ధరలు నిర్ణయిస్తామన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి సూచనల మేరకు రైతుకు లబ్ది చేకూర్చేలా కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు మంత్రి వెల్లడించారు. ప్రధానంగా టమాటా, శనగలు, మినుములు, పెసర, మొక్కజొన్న, కందులు తదితర ఆహార పంటలకు గిట్టుబాటు ధరలను కల్పించేందుకు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అధికంగా టమాటా పండే ప్రాంతాలైన చిత్తూరు, అనంతపురం, కడప ప్రాంతాల్లో ధరలు పడిపోవడంతో రైతులు ఇబ్బందులు పడుతున్న విషయం తమ దృష్టికి వచ్చిందని, వెంటనే తమ ప్రభుత్వం స్పందించి టమాటా, ఉల్లి పంటలకు గిట్టుబాటు ధర కల్పించేలా, రైతుల నుంచి నేరుగా కొనుగోలు చేసి రైతు బజార్ల ద్వారా విక్రయిస్తామన్నారు. వీటితో పాటు తొలిసారిగా అరటి, బత్తాయి పంటలకు క్వింటాకు రూ.800లు, రూ.1400లుగా గిట్టుబాటు ధర నిర్ణయించా మని వెల్లడించారు. మొక్కజొన్న దిగుబడి అధికంగా వచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో ఎక్కువ సంఖ్యలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు నిర్ణయించామని మంత్రి తెలిపారు. ప్రతి రోజూ అన్ని మార్కెట్లలో ధరల పరిశీలన జరిపి సమన్వయ పరిచేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. తద్వారా ఆరుగాలం కష్టపడి రైతులు పండించిన పంటకు మద్దతు ధర లభిస్తుందని మంత్రి వెల్లడించారు. కందుల కొనుగోలుకు 98 కేంద్రాలు, శనగలకు 101, పసుపుకు 26, మినుములు 109, పెసరకు 67 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. పంట ఉత్పత్తుల దిగుబడి పెరిగితే మరిన్ని కేంద్రాలు పెంచేందుకు కూడా ముఖ్యమంత్రి ఆదేశాలు ఇచ్చినట్లు మంత్రి వెల్లడించారు. అవసరమైతే మార్కెట్‌యార్డ్ లను సబ్‌మార్కెట్ యార్డులను శాశ్వత కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాటు చేసుకునే వీలు కల్పించామని తెలిపారు. గతంలో శనగల్లో ఉన్న దేశీ, కాబులీ రకాల్లో కేవలం కేంద్ర ప్రభుత్వం కేవలం దేశీ రకానికి మాత్రమే మద్దతు ధర ప్రకటించేది కానీ దేశ చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఏ రకం శనగలకైనా తమ ప్రభుత్వం ఒకే మద్దతు ధర ఇవ్వనుందని స్పష్టం చేశారు. ఇప్పటికే శనగలకు మద్దతు ధర రూ.4,875లుగా నిర్ణయించడం జరిగిందన్నారు. ప్రొక్యూర్ మెంట్, మార్కెట్ ఇంటలిజెన్సీ కోసం ప్రభుత్వం మూడు సంస్థలను ఏర్పాటు చేసిందన్నారు. ఈ మూడు సంస్థలు రాష్ట్రవ్యాప్తంగా ఎక్కడైనా ధరలు పడిపోయేవరకు ఎదురుచూసే పరిస్థితి రాకుండానే కొనుగోలు చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. రైతుకు అవసరమైన విత్తనాలు, ఎరువులు అందించి పండిన పంటలకు అధిక ఆదాయం వచ్చేలా ప్రణాళికలు చేస్తున్నామన్నారు. అనుకున్న దానికన్నా ఈ ఏడాది అధిక మొత్తంలో ధాన్యం దిగుబడి రావడం జరిగిందని, ఈ క్రమంలో రైతులకు కొన్ని చోట్ల చెల్లించాల్సిన బకాయిలతో పాటు ధాన్యం నిల్వలకు ఇబ్బంది ఏర్పడి సమస్యలు ఉత్పన్నమైన మాట వాస్తవమేనని మంత్రి తెలిపారు. రైతుల కోసం వ్యవసాయ మిషన్ ఏర్పాటు చేసి రైతుల సంక్షేమం కోసం ప్రతి నెలా సమీక్షలు నిర్వహిస్తున్నామన్నారు. ధరల స్థిరీకరణ నిధి ఏర్పాటు చేసి అటు రైతులకు, ఇటు వినియోగదారులకు ఉపయోగపడేలా చేస్తున్నామన్నారు. రైతు భరోసా ద్వారా రైతులకు పెట్టుబడి సాయం అందిస్తున్నామన్నారు. పంటలకు కనీస మద్దతు ధర కల్పించి రైతుకు అండగా నిలుస్తున్నామన్నారు. ఇకపై దళారుల ఆటలు సాగనివ్వమని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా మార్కెట్లలో మౌలిక వసతులు కల్పించాలని ఆదేశాలు జారీచేశామన్నారు. 2014 నుంచి 2019 వరకు ఆత్మహత్యలు చేసుకున్న రైతులు కేవలం 450 మందికి మాత్రమే గతంలో సాయం చేస్తే నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో లెక్కలు తీసి తమ ప్రభుత్వం అన్నీ పరిశీలన చేయించి మరో 417 మందికి ఒక్కొక్కరికి రూ.5 లక్షల చొప్పున ఇంటికి తీసుకెళ్ళి మరీ పరిహారం అందించామని తెలిపారు.

దేశంలో ఎక్కడా లేని విధంగా నిధుల కేటాయింపు..

హైదరాబాద్, మార్చి 3: గిరిజనుల జనాభా దామాషా ప్రకారం కేటాయించిన నిధులు ఆయా శాఖల్లో చేస్తున్న ఖర్చు అంశంపై 40 శాఖలతో రాష్ట్ర గిరిజన సంక్షేమ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ సమీక్ష నిర్వహించారు. ఈ సమీక్ష అనంతరం మీడియా సమావేశంలో మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ..ఎస్టీ ప్రత్యేక అభివృద్ధి నిధి నోడల్ ఏజెన్సీస్ సమావేశం నిర్వహించాము. 40 శాఖలు హాజరయ్యాయి. ఎస్టీ నిధులు పూర్తిగా ఖర్చు కావాలన్నది ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచన అని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా నిధులు జనాభా ప్రాతిపదికన కేటాయిస్తున్నారు. అవసరమైతే అధికంగా కేటాయిస్తామని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చారు. ఎస్టీలకు రూ.7184.87 కోట్లు కేటాయిస్తే..సుమారు 5000 కోట్ల రూపాయలు (70 శాతం) ఖర్చు చేశారు. మిగిలినవి ఈ ఏడాది లోపు ఖర్చు చేయాలని చెప్పామన్నారు. సీఎం కేసీఆర్ 500 కోట్ల రూపాయలతో కొత్తగా గ్రామ పంచాయతీలలో మౌలిక వసతుల కోసం కేటాయించారు. సుమారు 140 కోట్ల రూపాయలు 3 ఫేస్ కరెంట్ కోసం ఇవ్వాలని చెప్పారు. ఖర్చు కానీ నిధులకు కారణాలు అడిగి, ఖర్చు చేయాలని ఆయా శాఖల ఉన్నతాధికారులకు నిర్దేశించారు. మార్చి 6వ తేదీ నుంచి జరిగే బడ్జెట్ సమావేశాల్లో గిరిజనుల కోసం కేటాయించిన నిధులన్నీ ఖర్చు అయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేయాలని చెప్పినట్లు వెల్లడించారు. గిరిజన సమాజం అభివృద్ధి చెందేలా ఖర్చు చేయాలని చెప్పాము.

బడ్జెట్ సమావేశాలకు ముందే ఎస్టీల నిధులు ఖర్చు చేసేందుకు ప్రణాళిక రూపొందిస్తున్నామని మంత్రి సత్యవతి పేర్కొన్నారు. ఎస్టీలకు కేటాయించిన నిధులన్నీ ఖర్చు చేస్తాము.గిరిజన శాఖలో ఎక్కువగా విద్య మీద ఖర్చు చేస్తున్నాం. సీఎం కేసీఆర్ తెచ్చిన గురుకుల విద్యాలయాల ద్వారా నాణ్యమైన విద్య, పౌష్టికాహారం ఇస్తున్నాం. గిరిజనులు ఇతర కంపెనీలలో పని చేసే వారు కాదు...వారే కంపెనీలు పెట్టుకొనే విధముగా సీఎం ఎంటర్ ప్రెన్యూర్ షిప్ పథకం కింద వారిని పారిశ్రామిక వేత్తలు చేస్తున్నామని చెప్పారు. కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీలు, గ్రామ పంచాయితీ లకు ఎక్కువ నిధులు ఇవ్వాలని నిర్ణయించినట్లు మంత్రి సత్యవతి స్పష్టం చేశారు.

కరోనా వ్యాప్తితో ప్రజల్లో ఆందోళన

పరిశుభ్రంగా ఉండాలని వైద్యుల హెచ్చరిక

మాస్కులతో రక్షణ కల్పించుకుంటున్న ప్రజలు

హైదరాబాద్,మార్చి3(ఆర్ఎన్ఎ): భారత్‌లో కరోనా వ్యాప్తికి అవకాశం లేదనుకుంటున్న దశలో ఇద్దరికి కరోనా సోకిందన్న వార్తతో ఇప్పుడు అందరిలోనూ ఆందోళన కనిపిస్తోంది. మరోవైపు హైదరాబాద్‌లో ఓ టెక్కీకి కరోనా సోకడంతో పాటు గాంధీలో ప్రత్యేక వార్డులో చికిత్స అందింస్తున్నారు. దీంతో ప్రజలు ఆందోళనకు గురవుతున్నారు. ఒకవైపు కరోనా.. మరోవైపు స్వైన్‌ఫ్లూ..ప్రాణాంతకమైన వైరస్‌లు ప్రజలను వణికిస్తున్నాయి. ఎక్కడ చూసినా ఎక్కువగా మాస్క్‌లు ధరించినవారే కనిపిస్తున్నారు. ఈ నేపథ్యంలో వైద్య ఆరోగ్యశాఖ అప్రమత్తమైంది. ఎయిర్‌పోర్ట్‌ల వద్ద వైద్య ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీలు నిర్వహిస్తున్నారు. చైనాలో తొలిసారి వెలుగు చూసిన కరోనా వైరస్ ప్రపంచవ్యాప్తంగా అందర్నీ ఆందోళనకు గురి చేస్తోంది.

చైనాలోని బీజింగ్, షాంఘై, సౌత్ గాంగ్ డాంగ్ ప్రావిన్స్‌లోనూ చాలా మంది ఈ వైరస్ బారినపడ్డారు. దక్షిణకొరియా, జపాన్, థాయ్‌లాండ్‌లోనూ ఈ వ్యాధి కేసులు వెలుగు చూశాయి. చైనాలో అనేక కేసులు అధికారికంగా నమోదైనా ఇంకా వెలుగులోకి రాని కేసులు చాలా ఉండొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఇప్పటికే ఈ వైరస్ మనదేశంలోకి సైతం ప్రవేశించింది. ఈ వైరస్ సోకిన వ్యక్తికి వ్యాధి తీవ్రత అధికంగా ఉండడంతోపాటు ప్రాణాలు కోల్పోయే ప్రమాదం అధికంగా ఉంటుంది. దీని ప్రభావంతో ఇప్పటికే చైనాలో చాలా మంది మరణించారు. విదేశీ ప్రయాణాలు చేసేవారు తమ సహ ప్రయాణికులతో జాగ్రత్తగా ఉండాలని వైద్యులు సూచిస్తు న్నారు. జలుబు, గొంతులో గరగర, జ్వరం, తలనొప్పి, వాంతులు వంటి లక్షణాలు ఉంటాయి కాబట్టి.. ఎవరికైనా జలుబు చేసినట్టుగా అనిపిస్తే వారిని ముట్టుకోకుండా ఉండడం మంచిది. ఎందుకంటే ఈ వ్యాధి ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే ప్రమాదం ఉంటుందని శాస్త్రవేత్తలు గుర్తించారు. తొలుత ఈ వైరస్ జంతువుల నుంచి మనుషులకు సోకినట్లుగా భావిస్తున్నారు. అంతర్జాతీయ ప్రయాణాలు చేసేవారు నాణ్యత గల మాస్క్‌లను వాడడం మంచి దంటున్నారు. ప్రతీ ఒక్కరూ వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని వైద్యనిపుణులు సూచిస్తున్నారు. మాస్క్‌లు ధరించాలి. తుమ్మినా, దగ్గినా చేతి రుమాలను అడ్డుగా పెట్టుకోవాలి. జలుబు చేసిన వ్యక్తి నుంచి మరో వ్యక్తికి సోకే ప్రమాదం ఉంది. ఎప్పటికప్పుడు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి. అపరిశుభ్ర చేతులతో ముక్కు, నోరు తాకొద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచిస్తోంది. ముఖ్యంగా విదేశీ ప్రయాణం చేసేవారు తరచూ సబ్బుతో చేతులను శుభ్రం చేసుకుంటూ ఉండడం మంచిది. అంతేకాక, ప్రజా బాహుళ్యం ఎక్కువగా ఉన్న చోట్ల అనవసరంగా ఏ వస్తువులను పడితే వాటిని తాకకూడదు. కరోనా వైరస్ సోకితే జలుబు, దగ్గు, జ్వరం, తలనొప్పి, ఛాతిలో నొప్పి, వాంతులు తీవ్రంగా ఉంటాయి. ఈ లక్షణాలు తీవ్రమైన న్యుమోనియోకు దారి తీసి ఊపిరాడక మనిషి మరణించే ప్రమాదమూ ఉంటుంది. ఈ వ్యాధి సోకిన వారికి జలుబు ఎక్కువగా ఉండి, ముక్కు కారుతూనే ఉంటుంది. తలనొప్పి, జ్వరం, దగ్గు, గొంతులో మంట ఉంటాయి. ఆరోగ్యంగా లేనట్లు అనిపిస్తుంది. అంతకు మించి ఈ వైరస్ సోకినా వారికి వేరే ఏ లక్షణాలు కనిపించవు. ఇక ఈ లక్షణాలు ఉంటే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే డాక్టర్‌ను కలవాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సూచిస్తున్నారు. రెగ్యులర్‌గా సబ్బు, నీటితో చేతులు కడుక్కోవాలని చెబుతున్నారు. ఇతరుల కళ్లు, ముక్కు, నోటిని ఎవరూ చేతులతో టచ్ చేయవద్దని, రోగులకు దగ్గరగా ఉండొద్దని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొంటున్నారు. హైదరాబాద్‌లో ఓ వ్యక్తికి కరోనా వైరస్ సోకడం తెలంగాణలో తీవ్ర కలకలం రేపుతోంది. కరోనావైరస్‌పై ప్రజలు ఆందోళన చెందాల్సిన అసవరం లేదని.. మన వాతావరణ పరిస్థితుల్లో ఆ వైరస్ వ్యాప్తి చెందే అవకాశం లేదని స్పష్టం చేశారు. తమ్ములు, దగ్గు, జ్వరం ఉంటే ఆస్పత్రికి వెళ్లి చూపించుకోవాలని సూచించారు. బహిరంగ ప్రదేశాలకు వెళ్లేటప్పుడు ముఖానికి మాస్క్‌లు ధరించాలని చెప్పారు.

భీంగల్ పట్టణంలో మంత్రి వేముల పర్యటన

నిజాబామాబాద్ : పట్టణ ప్రగతి కార్యక్రమంలో భాగంగా మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి భీంగల్ పట్టణ కేంద్రంలో ఆకస్మికంగా పర్యటించారు. ఎనిమిదో వార్డు బాపూజీ నగర్, ఏడవ వార్డు ఆదర్శనగర్, రెండో వార్డు కేజీబీవీ రోడ్డు, నందిగల్లిలోని బ్రహ్మంగారి గుట్ట దగ్గరున్న వైకుంఠధామం, ఎర్రోడు గల్లిలోని భావి, ధోబి గల్లిలోని డ్రైనేజీతోపాటు అంగడి బజార్, ఎంపీడీవో, ఎమ్మార్వో కార్యాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశు వైద్యశాల తదితర ప్రాంతాల్లో మంత్రి వేముల పర్యటించారు. మహిళలకు టాయిలెట్స్, వైకుంఠధామాలు, అధునాతన మార్కెట్, ఓపెన్ జిమ్, స్కూల్ గ్రౌండ్, పార్కులు తదితర అభివృద్ధి పనుల కోసం స్థలాలను పరిశీలించారు. పట్టణాభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు వెంటనే సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. ఇప్పటికే కొనసాగుతున్న పనులు వేగవంతం చేయాలని, పలు ప్రాంతాల్లో కొత్త రోడ్లు వేయాలని మున్సిపల్ అధికారులకు మంత్రి ఆదేశాలు జారీచేశారు. పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్ పర్సన్ మల్లెల రాజశ్రీ లక్ష్మణ్,పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ కమిషనర్ గంగాధర్,డిసిఓ సింహాచలం, ఆర్డీవో శ్రీనివాస్ పలువురు అధికారులు ఉన్నారు.

అమరావతి ఆందోళనలపై దాడులు

గవర్నర్‌ను కలిసి మహిళా జేఏసీ వినతి

మరావతి, మార్చి3 (ఆర్ఎన్ఎ): ఏపీలో రాజధాని మార్పుకు వ్యతిరేకంగా ఆందోళనలు కొనసాగుతున్నాయి.

అమరావతి పరిరక్షణ సమితి మహిళా జేఏసీ ఏపీ గవర్నర్‌ను కలిసింది. రాజధానిలో జరుగుతున్న పరిణామాలు, అక్రమ కేసులపై గవర్నర్‌కి మహిళా జేఏసీ సభ్యులు గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. అట్రాసిటీ చట్టాన్ని దుర్వినియోగం చేస్తూ మహిళలపై అక్రమ కేసులు నమోదు చేశారు. శాంతియుతంగా ధర్నాలు చేస్తుంటే వైసీపీ నేతలు దాడులు చేస్తున్నారన్నారు. నందిగం సురేష్ తమపై తప్పుడు కేసులు పెట్టించి భయపెడుతున్నారని మహిళలు ఆరోపించారు. తమపై పోలీసులు దాడికి పాల్పడిన ఫోటోలను గవర్నర్‌కు అందజేశామన్నారు. మొత్తం రాజధానిలో 2,800 మందిపై కేసులు పెట్టారని మహిళా జేఏసీ తెలిపింది.

మూడేండ్ల బాలుడి శరీరంలో 11 సిరంజి సూదులు

వనపర్తి, మార్చి 3: చిన్న పిల్లలకు తట్టు తగిలితేనే విలవిలలాడిపోతారు.. షార్ప్ పెన్సిల్, పెన్ను గుచ్చుకున్న గుక్కపట్టి ఏడుస్తారు.. అలాంటిది అభం శుభం తెలియని మూడేండ్ల బాలుడి శరీరంలో ఏకంగా 11 సిరంజి సూదులు ఉన్నాయి. ఆ సూదుల బాధతో 15 రోజుల నుంచి నరకయాతన అనుభవిస్తున్నాడు.

వీపనగండ్ల మండల కేంద్రానికి చెందిన పెబ్బేటి అశోక్, అన్నపూర్ణ దంపతులకు లోక్‌నాథ్(3) అనే కుమారుడు ఉన్నాడు.

గత 15 రోజుల నుంచి తొడ, పిరుదుల భాగంలో తీవ్రమైన నొప్పి వస్తుందని బాలుడు బాధపడుతున్నాడు. దీంతో స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రిలో చూపించిన ఫలితం లేదు. బాలుడి మలద్వారం వద్ద ఉన్న ఓ సూదిని తల్లిదండ్రులే బయటకు తీశారు. అప్రమత్తమైన తల్లిదండ్రులు.. బాలుడిని తీసుకొని వనపర్తిలోని ఓ ప్రయివేటు ఆస్పత్రికి వెళ్లారు.

అక్కడ ఎక్స్ రే తీయగా.. తొడ, పిరుదుల భాగంలో 10 సిరంజి సూదులు ఉన్నట్లు గుర్తించారు. అయితే ఈ సూదులన్నింటినీ ఒకేసారి వెలికి తీయడం సాధ్యం కాకపోవడంతో.. నిన్న కొన్నింటిని తొలగించారు. మరికొద్ది రోజుల్లో మిగతా వాటిని తొలగిస్తామని వైద్యులు తెలిపారు. తాము అంటే గిట్టని వారే కావాలని సిరంజి సూదులను బాలుడి శరీరంలోకి గుచ్చి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు బాధిత బాలుడి తల్లిదండ్రులు. ఈ ఘటనపై పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైద్యుల రిపోర్ట్ ఆధారంగా విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకుంటామని ఎస్సై వహీద్ అలీబేగ్ తెలిపారు.

కోర్టు తీర్పు మేరకు స్థానిక రిజర్వేషన్లలో మార్పులు

50శాతానికి మించకుండా రిజర్వేషన్ల ఖరారుకు కసరత్తు

సంక్షేమ రంగంలో ముందున్న సర్కార్: బొత్స

విజయవాడ,మార్చి3(ఆర్ఎన్ఎ): స్థానిక సంస్థల ఎన్నికల విషయంలో న్యాయస్థానాల తీర్పును గౌరవిస్తూ ముందుకెళతామని మంత్రి బొత్స సత్యనారాయణ స్పష్టం చేశారు. స్థానిక సంస్థల రిజర్వేషన్లు 50 శాతం మించవద్దని హైకోర్టు తేల్చి చెప్పింది. 59.85 శాతం రిజర్వేషన్లు ఇస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబరులో జారీ చేసిన జీవోను, అందుకు అనుగుణంగా చేపట్టిన తదుపరి చర్యలనూ రద్దు చేసింది. బీసీలకు 34 శాతం రిజర్వేషన్ చట్టవిరుద్ధమని స్పష్టం చేస్తూ.. ఏపీ పంచాయతీరాజ్ చట్టంలోని పలు సెక్షన్లనూ తప్పుబట్టింది. నెల రోజుల్లో తిరిగి బీసీల రిజర్వేషన్లు ఖరారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన విషయం తెలిసిందే. హైకోర్టు ఆదేశాలతో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లల్లో చేయాల్సిన మార్పులు చేర్పులపై ఏపీ సర్కార్ కసరత్తు ప్రారంభించింది. 09.85 శాతం మేర రిజర్వేషన్లు తగ్గించేలా బీసీ రిజర్వేషన్లను తగ్గించే విషయమై ప్రభుత్వం కసరత్తు మొదలుపెట్టింది. గతంలో ఇచ్చిన జీవో మేరకు బీసీలకు 34 శాతం రిజర్వేషన్లను ప్రభుత్వం ప్రకటించింది. హైకోర్టు ఆదేశాలతో బీసీ రిజర్వేషన్లల్లో 09.85 శాతం మేర కోత తగ్గే అవకాశం ఉంది. బీసీ రిజర్వేషన్లను 24.15 శాతానికి పరిమితం అయ్యే సూచనలు కనిపిస్తున్నాయి. బీసీలకు 24.15 శాతం, ఎస్సీ, ఎస్టీలకు యధాతథంగా 19.08, 6.77 శాతాల మేర ఖరారయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు ఒకట్రెండు రోజుల్లోనే రిజర్వేషన్లను ఖరారు చేసే ఛాన్స్ ఉంది. వారం రోజుల్లోగానే స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల చేయాలని ప్రభుత్వం భావిస్తోంది.

ఇకపోతే రాష్ట్రసంక్షేమ పథకాల అమలులో రికార్డు నమోదయిందని మంత్రి బొత్స వెల్లడించారు. మారుమూల గ్రామాల్లో కనివినీ ఎరుగని రీతిలో తెల్లవారక ముందే ఇంటితలుపు తట్టి వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు సామాజిక బాధ్యతగా తమ వాలంటీర్లు పెన్షన్స్ పంపిణీ చేసిన విధానం చూస్తే నిజమైన సంక్షేమ ప్రభుత్వం ఏ విధంగా పనిచేస్తుంది, నిజమైన నాయకుడి ఆలోచన ఏ విధంగా అమలయిందనే విషయం అర్థమైందని మంత్రి కొనియాడారు. కేవలం ఒక్క రోజులోనే 51 లక్షల 50 వేల మందికి పైగా పెన్షన్లు గుమ్మం వద్దకే పంపిణ

పేదల ఆకలి తీరుస్తున్న అన్నపూర్ణ భోజనం

150 కేంద్రాల ద్వార పథకం కొనసాగింపు
నిరుద్యోగులు,విద్యార్థులకు వరంగా మారిన భోజనం
ఆరేళ్లు పూర్తయిన సందర్భంగా చేపట్టిన కార్యక్రమంలో మంత్రి తలసాని

హైదరాబాద్,మార్చి3(ఆర్ఎన్ఎ): ఐదు రూపాయలకే నాణ్యమైన భోజనాన్ని అందిస్తున్న అన్నపూర్ణ పథకం దేశ వ్యాప్తంగా గుర్తింపు పొందిందని పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. ప్రస్తుత చీఫ్ సెక్రటరీ సోమేశ్ కుమార్ గతంలో జీహెచ్ఎంసి కమిషనర్‌వ్యవహరించిన కాలంలో ఈ పథకానికి శ్రీకార చుట్టారని అన్నారు. 8 కేంద్రాలతో ప్రారంభమైన ఈపథకం ప్రస్తుతం 150 కేంద్రాల ద్వారా కొనసాగుతోం దన్నారు. రోజుకు 30 నుంచి 35వేల మంది ఆకలిని తీరుస్తోందన్నారు. అన్నపూర్ణ భోజనపథకాన్ని ప్రారంభించి ఆరు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా సోమవారం అమీర్‌పేటలో నిర్వహించిన కార్యక్రమంలో మంత్రి తలసాని మాటా డారు. అమీర్‌పేట్ కేంద్రంలో అత్యధికంగా రోజుకు 1200 మంది ఆకలి తీరుస్తున్నట్లు తెలిపారు. పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు, కార్మికులు ఎక్కువగా ఈ పథకంతో ప్రయోజనం పొందుతున్నారని అన్నారు. ఐటీ, పంచాయతీరాజ్ శాఖ మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నగరం అనేక రంగాల్లో అభివృద్ధి చెందుతోందని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. 'అన్నపూర్ణ' పథకం ఆరేళ్ల వేడుకలో మంత్రి తలసాని, మేయర్ బొంతు రామ్మోహన్, జీహెచ్ఎంసీ కమిషనర్ లోకేష్ కుమార్, కార్పోరేటర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి దివ్యాంగుల సౌలభ్యం కొరకు 'మొబైల్ అన్నపూర్ణ పథకం' ప్రారంభించారు. అనంతరం మంత్రి

మాట్లాడుతూ.. ఇతర మెట్రో నగరాలకంటే హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతుందని తెలిపారు. అన్నపూర్ణ ఆహార పథకం ద్వారా ఆరేళ్లలో 150 ప్రాంతాల్లో 4 కోట్లమందికి ఆహారాన్ని అందించామన్నారు. అప్పటి జీహెచ్ఎంసీ కమిషనర్ సోమేశ్ కుమార్ అన్నపూర్ణ పథకానికి రూపకల్పన చేశారని తెలిపారు. కాగా అధికారులు నూతన విధానంతో ఆలోచించాలని, మరిన్ని వినూత్న పథకాలు తీసుకురావాలన్నారు. ఇక అన్నపూర్ణ భోజనం లాంటి కార్యక్రమాలు భవిష్యత్తులో మరింత విస్తరించాలని మంత్రి వ్యాఖ్యానించారు. మేయర్ బొంతు రామ్మోహన్ మాట్లాడుతూ... నగరవ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ సూచనలతో 150 కేంద్రాలను పెంచామన్నారు. ఎన్నో రాష్ట్రాలు అన్నపూర్ణ పథకంను అమలు చేస్తున్నాయని, అయితే కొన్ని రాష్ట్రాలు ఈ పథకాన్ని అమలు చేయలేక చేతులెత్తేశాయన్నారు. తెలంగాణ జీహెచ్ఎంసీ మాత్రం ఈ పథకాన్ని విజయవంతగా అమలు చేస్తోందని, సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ దూరదృష్టి కారణంగానే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. హైదరాబాద్‌నగరం దేశంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్నదని తెలిపారు. అందుకు అనుగుణంగా ప్రభుత్వం మౌలిక సదుపాయాలను కల్పిస్తోందని మంత్రి పేర్కొన్నారు. చీఫ్‌సెక్రటరీ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ హైదరాబాద్ నగరంలో ఆకలితో ఏ వ్యక్తీ ఇబ్బంది పడకూడదని ప్రభుత్వం ఆకాంక్షిస్తున్నదని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాల మేరకు 55 చోట్ల నిర్వహిస్తున్న అన్నపూర్ణ కేంద్రాల సంఖ్యను 150 కేంద్రాలకు పెంచినట్టు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆకాంక్ష, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ ఆదేశాలు జీహెచ్ఎంసి కృషితో అన్నపూర్ణపథకం ద్వారా 4 కోట్ల భోజనాల మైలు రాయిని చేరుకున్నట్టు తెలిపారు. సీఎస్ సోమేశ్ కుమార్ మాట్లాడుతూ... 6 ఏళ్ల క్రితం ఒక సెంటర్‌లో ప్రారంభించిన ఈ పథకం.. ఇప్పుడు 150 సెంటర్లకు పెరగడం అదృష్టమన్నారు. అనంతపురం జిల్లాలో తాను కలెక్టర్‌గా పనిచేసిన సమయంలో పల్లెల్లో అన్నం అందించాలని పుట్టపర్తి సాయిబాబా తనకు చెప్పారని తెలిపారు. అలా ఆయన చెప్పడంతో తనలో కొత్త ఆలోచనలు వచ్చాయన్నారు. తాను జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఉన్నప్పుడు ఈ పథకాన్ని అమలు చేసే అవకాశం వచ్చిందన్నారు. ఆయన స్ఫూర్తితోనే అన్నపూర్ణ పథకాన్ని అమలు చేశానన్నారు. కాగా నోట్ల రద్దు సమయంలో సీఎం కేసీఆర్, కేటీఆర్‌లు సెంటర్లను పెంచమని ఆదేశించిడంతో 150 సెంటర్లలో ఈ పథకాన్ని అమలు చేశామన్నారు. హరేకృష్ణ ఫౌండేషన్ ఛారిటబుల్ సంస్థ చూపుతున్న శ్రద్ధ వల్లపేదలకు నాణ్యమైన భోజనంతో పాటు అందరికీ గుర్తింపు లభిస్తున్నదని అన్నారు. ఈసందర్భంగా హరేకృష్ణచారిటబుల్ ఫౌండేషన్ ప్రెసిడెంట్ సత్యగౌర చంద్రదాస మాట్లాడుతూ అన్నపూర్ణ పథకం రాష్ట్రంలో రోజుకు 45వేల మంది ఆకలిని తీరుస్తోందన్నారు. ఈసందర్భంగా మొబైల్ అన్నపూర్ణ భోజన పథకాన్ని చీఫ్ సెక్రటరీ సోమేశ్‌కుమార్ ప్రారంభించారు. కార్య క్రమంలో స్థానిక కార్పొరేటర్ శేషుకుమారి, ప్రిన్సిపల్ సెక్రటరీ అర్వింద్‌కుమార్, జీహెచ్ఎంసి కమిషనర్ లోకేశ్‌కుమార్ తదితరులుపాల్గొన్నారు.

హైదరాబాద్ అమీర్‌పేటలో అన్నపూర్ణ భోజన పథకం ఆరేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా జరిగిన కార్యక్రమాన్ని జ్యోతి వెలగించిన సిఎస్ సోమేశ్ కుమార్. చిత్రంలో మంత్రి తలసాని తదితరులు ఉన్నారు.

యాసంగి ధాన్యం కొనుగోళ్లకు ఏర్పాట్లు

77.73 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం వస్తుందని అంచనా
కొనుగోళ్లపై సమీక్షించిన మంత్రివర్గ ఉపసంఘం

హైదరాబాద్,మార్చి2(ఆర్ఎన్ఎ): యాసంగి ధాన్యం కొనుగోలుకు తెలంగాణ పౌరసరఫరాల శాఖ ఏర్పాట్లుచేస్తోంది. ఈసారి 77.73 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని ఇప్పటికే అధికారులకు ఆదేశాలు అందాయి. ఏప్రిల్1 నుంచి ప్రారంభమయ్యే యాసంగి సీజన్‌కు సంబంధించిన ధాన్యం కొనుగోళ్లలో పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని మంత్రివర్గ ఉపసంఘం అధికారులను ఆదేశించింది. 2019- 20 యాసంగి కార్యాచరణపై సోమవారం హాకా భవన్‌లో మంత్రి వర్గ ఉపసంఘం సమావేశమైంది. ఉపసంఘం సభ్యులు సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఈటల రాజేందర్, గంగుల కమలాకర్, పౌరసరఫరాల సంస్థ ఛైర్మన్ మారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, పాల్గొన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, గన్నీసంచులు, స్టోరేజ్ స్పేస్, రవాణా తదితర అంశాలపై ప్రధానంగా దృష్టిసారించానిఇ సూచించారు. సీఎం కేసీఆర్ చేపట్టిన రైతు సంక్షేమ చర్యలు, ముఖ్యమంగా కాళేశ్వరం నీరు రాకతో ప్రతి ఎకరా సాగులోకి వస్తుండడంతో సాగు విస్తీర్ణం పెరగబోతోందని ఈసందర్భంగా మంత్రులు తెలిపారు. వ్యవసాయశాఖ అంచనా ప్రకారం ఈరబీలో 77.73 లక్షల మెట్రిక్‌టన్నుల ధాన్యం వస్తుందని అంచనా వేశారు పెరిగిన అంచనాలకు అనుగుణంగా కొనుగగోళ్లకు పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని ఆయా విభాగాల అధికారులను ఆదేశిం చారు. గత ఏడాది రబీలో పౌరసరఫరాల శాఖ 37లక్షల మెట్రక్‌టన్నుల ధాన్యాన్ని కొనుగోలుచేయగా ఈసారి రెట్టింపు ధాన్యాన్ని కొనుగోలు ఉంటుందనిఇ అంచనా వేశారు. రైస్ మిల్లర్లకు చెల్లించే అదనపు మిల్లింగ్‌ఛార్జీలపై కూడా ఈసమావేశంలో చర్చించారు. ఇతర రాష్ట్రాల నుంచి రాష్ట్రంలోకి దళారీలు ధాన్యం తీసుకు వచ్చి ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల దారాఅ విక్రయించకుండా పకడ్బందీగా చర్యలు తీసుకోవాలని, ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దుల్లో చెక్‌పోస్టులను ఏర్పాటుచేయాలని అధికారు లను ఆదేశించారు. ఈ సమావేశంలో పౌరసరఫరాలశాఖ ముఖ్య కార్యదర్శి జనార్ధన్‌రెడ్డి, కమిషనర్ సత్యనారాయణరెడ్డి, ఉద్యానవనశాఖ డైరెక్టరర్ వెంకట్రామ్‌రెడ్డి, మార్క్‌ఫెడ్ ఎండి భాస్కరాచారి, ఇతరఅధికారులు పాల్గొన్నారు.

పట్టణ ప్రగతిలో భాగంగా వరంగల్ పట్టణంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన మంత్రి సత్యవతి రాథోడ్‌కు స్వాగతం పలికిన స్థానికులు

ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణ రూపురేఖల్లో మార్పు

పరిశుభ్రత తోనే రోగాలు దూరం
మన ఇల్లు, మన వీధి, మన పట్టణం అనే భావన రావాలి
ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి
మధిర పట్టణ ప్రగతిలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ

ఖమ్మం,మార్చి3(ఆర్ఎన్ఎ): మన ఇల్లు మన వీధి మన పట్టణం అనే భావనతో ప్రతి ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.సోమవారం మధిర పట్టణంలోని సుందరయ్య నగర్ లో రూ. 25 లక్షలతో నూతనంగా నిర్మించిన మున్సిపల్ పార్క్‌ను ఆయన ఆవిష్కరించారు. అనంతరం మొక్కలు నాటారు. అనంతరం బబి. ఫ్రాన్సిస్ స్కూల్ ఆవరణంలో నిర్వహించిన పట్టణ ప్రగతి సభలో మంత్రి మాట్లాడుతూ... పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడానికి ప్రతి ఒక్కరూ మన ఇల్లు మన వీధి మన పట్టణం అనే భావన కలిగి ఉండాలన్నారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంటేనే రోగాలు దరిచేరవని అన్నారు. విదేశాలలో రోడ్డు మీద చెత్త వేస్తే జరిమానా విధిస్తారని అందువల్ల అక్కడ రోడ్లమీద ఎవరూ కూడా చెత్త వేయరని అన్నారు. ప్లలెలను పచ్చదనం పరిశుభ్రతతో విరాజిల్లాలని ముఖ్యమంత్రి గతంలో 30 రోజుల పాటు ప్లలె ప్రగతి కార్యక్రమం చేపట్టి ప్రతి గ్రామాన్ని పచ్చదనం పరిశుభ్రత కళకళలాడేలా చేశారన్నారు. పట్టణాలలో కూడా పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించుటకు పట్టణ ప్రగతి మహత్తర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ఫిబ్రవరి 24 నుండి మార్చి 4 వరకు మాత్రమే ఈ కార్యక్రమం కొనసాగదని పట్టణాలు బాగు అయ్యేవరకు నిర్విరామంగా కొనసాగుతుందన్నారు. పరిశుభ్రత ఉంటే ఎలాంటి రోగాలు దరిచేరవని ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అన్నారు. ప్రస్తుతం మనం పందులు, కుక్కలు, కోతులతో సహజీవనం చేస్తున్నాం, చెట్లతో మాత్రమే మన జీవనం ఉండాలన్నారు. పట్టణ అభివృద్ధికి ప్రజల తోడ్పాటు అవసరమన్నారు. మున్సిపల్ చైర్మన్, కమిషనర్, మున్సిపల్ కార్యాలయం సిబ్బంది అటెండర్ నుంచి అధికారి స్థాయి వరకు పట్టణ ప్రగతిలో పాల్గొనాల్సిందే అన్నారు.పట్టణంలో ఉత్పన్నమవుతున్న చెత్త సేకరణకు మినీ వ్యాన్లు కొనుగోలు చేసుకోవాలన్నారు. దీనితో పాటు ట్రాక్టర్ల, రిక్షాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. వైకుంటాధామం, ఎ÷-లాస్టిక్ నివారణ, వీధి లైట్లు, త్రాగునీరు విధిగా ఉండాలన్నారు. ప్రజలు అంతకు మించి కోరుకోరన్నారు. వీటి పటిష్ట అమలుకు వార్డులకు అభివృద్ధి కమిటీలు వేసుకుని, ప్రతి వార్డుకు స్పెషల్ ఆఫీసర్ ను నియమించి మళ్ళీ 5 వార్డులపై ఒక మానిటరింగ్ అధికారిని నియమించుకోవలన్నారు. నాటిన మొక్కలు 85శాతం బ్రతకాలని లేని పక్షంలో వారిపై చర్యకు ఉంటాయన్నారు. మధురమైన మధిరగా మార్చుటనని ఎన్నికల్లో ఇచ్చిన హామీకి అనుగుణంగా ప్రతిచర్యలు ఉంటాయన్నారు. మధిర చెరువును ఖమ్మం లకారం ట్యాంక్ బండ్ మాదిరిగా చేస్తామన్నారు. అందుకు ప్రజలు సహకరించి పట్టణ ప్రగతిలో ప్రజలు స్వచ్ఛందంగా భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. అధికారులు, నాయకులు సమన్వయంతో పని చేయాలన్నారు. మళ్ళీ మధిర వస్తా పరిశీలిస్తా.. మార్పు కనిపించకపోతే మీరే ఇబ్బంది పడతారని పట్టణ ప్రగతిని తేలికగా తీసుకుంటే సహించేది లేదన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశాలు తూచా తప్పకుండా అమలు కావాల్సిందే అన్నారు..కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ స్నేహాలత మోగిలి ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ జడ్పీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ జడ్పీ చైర్మన్ మొండితోక లత , విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు మున్సిపల్ కమిషనర్ దేవేందర్ వార్డు కౌన్సిలర్లు, మున్సిపల్ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు

రైతుపక్షపాత ప్రభుత్వం మనది

చేయూతతో అన్నదాతల దశ మారుతోంది
అండగా నిలిచినందుకే సహకార ఎన్నికల్లో ఘనవిజయం
డిసిబిసి, డిసిఎంస్ ఛైర్మన్లతో భేటీలో కేటిఆర్

హైదరాబాద్,మార్చి3(ఆర్ఎన్ఎ): రైతు సంక్షేమంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించారు. కాళేశ్వరం లాంటి మహత్తరమైన ప్రాజెక్టుతో రైతులకు కడుపునిండా నీరు అందుతోంది. సరిపడా కరెంటు, విత్తనాలు, ఎరువుల పంపిణీతో అన్నదాతల దశ మారుతోంది. సీఎం కేసీఆర్ తీసుకున్న చర్యలతో రాష్ట్రంలో వ్యవసాయం పండుగలా మారుతోంది. అందుకే డీసీసీబీ, డీసీఎంఎస్ ఎన్నికల్లో రైతన్నలంతా గులాబీపార్టీకి అండగా నిలిచారు. టీఆర్ఎస్ అన్ని ఎన్నికల్లోగానే ఇక్కడా అపూర్వమైన విజయాన్ని సాధించిందని మంత్రి, టీఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్ అన్నారు. ఈ నేపథ్యంలో అన్ని జిల్లాల డీసీసీబీ, డీసీఎంఎస్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లతో టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఎన్నికల్లో గెలిచిన విజేతలందరికీ కేటీఆర్ శుభాకాంక్షలు తెలిపి.. దిశానిర్దేశం చేశారు. ఈ ఎన్నికలను ఒక సవాలుగా తీసుకొని ఇంత పెద్ద విజయాన్ని అందించిన ప్రతి జిల్లా మంత్రికి కేటీఆర్ ప్రత్యేకంగా అభినందనలు చెప్పారు.

రైతులను బహుముఖంగా ఆదుకుంటున్న ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నారని గుర్తుచేశారు. అన్ని వర్గాలతో పాటు అన్నదాతలు కూడా టీఆర్ఎస్ వెంటే ఉన్నారని.. డీసీసీబీ, డీసీఎంఎస్ ఎన్నికల ఫలితాలే అందుకు నిదర్శనం అని చెప్పారు. తమ ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ప్రజలు టీఆర్ఎస్‌కు ప్రతి ఎన్నికల్లోనూ తిరుగులేని విజయాలను అందిస్తున్నారని గుర్తుచేశారు. సహకార ఎన్నికల్లోనూ మరోసారి గెలిపించి పార్టీ బలాన్ని మరింత బలోపేతం చేశారని చెప్పారు. మొత్తం డీసీసీబీ, డీసీఎంఎస్? ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లలో 48 శాతం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాతినిధ్యం కల్పించామని అన్నారాయన. ఆదిలాబాద్ నుంచి దళితుడిని, మహబూబ్ నగర్‌తో పాటు చాలాచోట్ల బీసీలకు ఛైర్మన్లుగా అవకాశమిచ్చామని గుర్తుచేశారు. ఎలాంటి రిజర్వేషన్లు లేకున్నా సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో బడుగు, బలహీన వర్గాల కోసం ఈ నిర్ణయం తీసుకున్నారని వెల్లడించారు

. సామాజిక న్యాయం అని మాటలు చెప్పే పార్టీలకు భిన్నంగా? ఎన్నికల ముందు ఎలాంటి హామీ ఇవ్వకున్నా? ప్రతి ఎన్నికల ఫలితాల తర్వాత అసలైన సామాజిక న్యాయం అంటే ఏమిటో చూపిస్తున్నామని తెలిపారు. కేవలం డీసీసీబీ, డీసీఎంఎస్ ఎన్నికలే కాదు? పురపాలక ఎన్నికల్లోనూ నిర్దారిత రిజర్వేషన్ల కన్నా ఎక్కువగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీతో పాటు? మహిళలకు సీఎం కేసీఆర్ పెద్దపీట వేశారని గుర్తుచేశారు.

రైతులను బహుముఖంగా ఆదుకుంటున్న సర్కార్ టీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి కేటీఆర్ అన్నారు. సీఎం కేసీఆర్‌కు రైతులంటే ప్రత్యేకమైన ప్రేమ ఉందని తెలిపారు. అనునిత్యం అసంబద్ధంగా విమర్శించే వర్గాలు సైతం సీఎం కేసీఆర్ చేపట్టిన కాళేశ్వరం ప్రాజెక్టు ప్రతిఫలాలను అంగీకరిస్తున్నాయని స్పష్టం చేశారు. అన్నదాతలకు రైతుబీమా, రైతుబంధు లాంటి ప్రత్యేక పథకాలు ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక్కరేనన్నారు. స్వయంగా రైతు అయిన సీఎం కేసీఆర్?. ముఖ్యమంత్రి పీఠం మీద కూర్చోవడం వల్లే ఇన్ని రైతు, వ్యవసాయ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నా యని తెలిపారు. రాష్ట్రంలో పెద్ద ఎత్తున వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి, వ్యవసాయ రంగం కోసం ప్రత్యేక చొరవ తీసుకున్న ప్రభుత్వం తమదన్నారు. ఎంతటి ఖర్చుకైనా వెనుకాడకుండా రైతు సంక్షేమం కోసం ముందుకు పోతున్నామని వెల్లడించారు. రైతులు తమ మీద అపారమైన ప్రేమతో 906 సంఘాల్లో 94 శాతానికి పైగా స్థానాల్లో అపూర్వమైన విజయాన్ని అందించారని చెప్పారు. ప్రభుత్వం చేస్తున్న రైతు, సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రైతుల్లోకి పెద్ద ఎత్తున తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఎల్లవేళలా రైతుల మధ్యలో ఉంటూ.. రైతుల సంఘటిత శక్తిని వారి సంక్షేమం కోసం వాడుకునేలా సహకార సంఘాల నేతలు పని చేయాలని సూచించారు. రైతాంగ సమస్యలపై ప్రతిపక్షాలు చేసే దుష్ప్రచారాలు గట్టిగా తిప్పి కొట్టాల్సిన బాధ్యత సహకార సంఘాల నాయకులదేనని కేటీఆర్ తెలిపారు. ఈ సమావేశంలో మంత్రులు జగదీశ్ రెడ్డి, నిరంజన్ రెడ్డి, సత్యవతి రాథోడ్, ప్రశాంత్ రెడ్డి, గంగుల కమలాకర్, శ్రీనివాస్ గౌడ్ , పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

చెత్తపై అందరు కలిసి పని చేయాలి

చెత్తబండి రోజూ రాకపోతే కౌన్సిలర్ పదవి పోతుంది
దుబ్బాక ప్రగతి కార్యక్రమంలో హరీష్ రావు

సిద్దిపేట, మార్చి3(నేటినిజం ప్రతినిది): పారిశుధ్య కార్మికులకు పని తగ్గాలంటే మనమంతా తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలని మంత్రి హరీష్ రావు సూచించారు. చెత్తను బయట పడేసిన వారికి అయిదు వందల రూపాయల ఫైన్ విధిస్తామన్నారు. ఇంటి ముందుకు చెత్తబండి ప్రతి రోజు రాకపోతే కౌన్సిలర్ పదవి పోవుడేనన్నారు.

దుబ్బాక పట్టణ, ప్రగతి కార్యక్రమంలో భాగంగా మంగళవారం మహిళా భవన నిర్మాణానికి హరీష్ రావు, ఎమ్మెల్యే రామలింగరెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ప్రపంచంలోనే పెద్ద సమస్య అయిన చెత్తపై అందరు కలిసికట్టుగా పని చేసి చెత్తను లేకుండా చేసి, స్వచ్ఛ దుబ్బాకగా తీర్చిదిద్దుతామని భరోసానిచ్చారు.

పేదవాడు ఇళ్లు కట్టుకుంటే రూపాయి లంచం అవసరం లేదని, తెలంగాణ దేశంలో నెంబర్ వన్ స్థానంలో ఉందని తెలిపారు. ప్రతి నెల రూ. 78 కోట్లు మున్సిపాలిటీ అభివృద్ధికి ఇస్తున్నామని మంత్రి పేర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధిలో స్మశాన వాటిక వద్ద మొక్కనాటిన మంత్రి హరీష్ రావు మొక్క సంరక్షణ కోసం పదివేల రూపాయలు అందజేశారు.

నితీష్‌పై విమర్శల స్పీడ్ పెంచిన ప్రశాంత్ కిషోర్

పట్నా , మార్చి3 (ఆర్ఎన్ఎ: బిహార్ ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌పై ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిషోర్ మరోసారి విమర్శల దాడికి దిగారు. ఆదివారం పట్నాలో నిర్వహించిన జేడీయూ బహిరంగ సభలో నితీష్ ప్రసంగించిన విషయం తెలిసిందే. రానున్న బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 200 సీట్లకు పైగా జేడీయూ విజయం సాధిస్తుందన్న... సీఎం వ్యాఖ్యలపై ప్రశాంత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. సభలో సుదీర్ఘ ప్రసంగం చేసిన నితీష్.. ఢిల్లీ అల్లర్లపై కనీసం స్పందించక పోవడం ఆశ్చర్యం కలిగించిందన్నారు. రాజధాని ఘర్షణలో 46 మంది పౌరులు మరణిస్తే సీఎం హోదాలో ఉన్న వ్యక్తి నోరు మొదపకపోవడం దారుణమన్నారు. అలాగే అభివృద్ధి, విద్యా, వైద్యంలో బిహార్ ఇప్పటికీ ఎందుకు వెనుకబడిందో ఆయన స్పష్టం చేయాలని పీకే డిమాండ్ చేశారు. ఐదేళ్ల కాలంలో ఏం చేశారో చెప్పకుండా.. కేవలం రాజకీయ ప్రచారం కోసమే సభ నిర్వహించారని విమర్శించారు. ఈ మేరకు సోమవారం ట్విటర్ వేదికగా నితీష్‌పై విమర్శలకు దిగారు. శనివారం పట్నాలో నిర్వహించిన బహిరంగ సభలో నితీష్ కీలక అంశాలను ప్రస్తావించిన తెలిసిందే. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ పొత్తు కొనసాగుతుందని, మరోసారి అధికారాన్ని చేజిక్కించుకుంటామని స్పష్టం చేశారు. కాగా అసెంబ్లీ ఎన్నికలకు సమయం దగ్గర పడుతుండటంతో ప్రశాంత్ కిషోర్ రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తున్నారు. వివాదాస్పద చట్టాల నేపథ్యంలో కేంద్రంపై పోరు కొనసాగిస్తూనే.. రాష్ట్రంలో అధికార పార్టీయే టా÷-గ్గం÷ట్‌గా విమర్శలకు పదునుపెడుతున్నారు. ఈ నేపథ్యంలోనే రాష్ట్రంలోని నిరుద్యోగులను, విద్యార్థులను ప్రత్యక్షంగా కలిసేందుకు 100 రోజుల ప్రణాళికను ప్రశాంత్ ఇదివరకే రూపొందించారు. మరోవైపు టీఎంసీ నుంచి ఆయన రాజ్యసభకు ఎన్నికవుతారనే ఊహాగానాలు బలంగా వినిపిస్తున్నాయి. దీనిపై ఆయన ఇప్పటి వరకు స్పందించకపోవడం గమనార్హం.

వీడిన ఇంటర్ విద్యార్థిని రాధిక హత్య కేసు మిస్టరీ

కరీంనగర్, మార్చి3 (నేటినిజం ప్రతినిది): ఇంటర్ విద్యార్థిని రాధిక హత్య కేసు మిస్టరీ వీడింది. రాధికను చంపింది ఆమె కన్నతండ్రే అని పోలీసులు నిర్ధారించారు. నిద్రపోతున్న రాధికను తండ్రి గొంతుకోసి చంపాడని, బంగారం, డబ్బు కోసమే హత్యగా చిత్రీకరించాడని సీపీ కమలానన్‌రెడ్డి తెలిపారు. జర్మన్ టెక్నాలజీతో కేసును దర్యాప్తు చేశామని, గత నెల 10న విద్యానగర్‌లో ఇంటర్ విద్యార్థిని రాధిక హత్య గురయిన విషయం తెలిసిందే. 21 రోజులుగా 8 బృందాలతో పోలీసులు దర్యాప్తు జరిపారు.

'నయీ దిశ'కు ఆస్ట్రియా గ్లోబల్ జీరో ప్రాజెక్ట్ అవార్డు

హైదరాబాద్, మార్చి 3,: నయీ దిశ రీసోర్స్ సెంటర్ సంస్థకు వియన్నాలోని ఐక్యరాజ్యసమితి ఆఫీసులో 'జీరో ప్రాజెక్ట్ అవార్డు' లభించింది. ఇన్నోవేటివ్ ప్రాక్టీసెస్ క్యాటగిరీలో ఈ అవార్డును దక్కించుకున్నది నయీ దిశ రీసోర్స్ సెంటర్. 79 దేశాల నుంచి 436 నామినేషన్లు వస్తే 10 టాప్ ప్రాజెక్టుల నుంచి 75 అవార్డులకు ఎంపికైన సంస్థల్లో నయీదిశ రీసోర్స్ సెంటర్ ఒకటి. పిల్లల ప్రగతి, ఐడీడీ దిశగా వారి పనితీరుకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది. ప్రతిఏటా జీరో ప్రాజెక్టు కింద విన్నూతన పద్ధతులు, విధానాల ద్వారా దివ్యాంగుల రోజువారీ జీవితం, న్యాయపరమైన హక్కుల్లో పురోగతి సాధించడానికి పని చేసిన సంస్థను గుర్తిస్తారు. 2018లో లాన్సెట్ ప్రచురించిన అధ్యయనం ప్రకారం భారతదేశంలో 1.15 కోట్ల మంది బాలలు వైకల్య సమస్యలతో బాధపడుతున్నారు. తమ పిల్లల పురోగతి కోసం వారి కుటుంబాలు శ్రమిస్తున్న తరుణంలో నయీ దిశ రీసోర్స్ సెంటర్ వ్యవస్థాపకులు ప్రాచి దేవ్ స్పందించారు. మేధోసంపత్తి వైపల్యంతో నిర్లక్ష్యానికి గురైన వారి పట్ల సంరక్షణ చర్యలు అవసరం అని నయీ దిశ రీసోర్స్ సెంటర్ భావించింది. తమకు ఈ అవార్డు లభించినందుకు ఎంతో సంతోషం కలిగిందని నయీ దిశ వ్యవస్థాపకులు ప్రాచిదేవ్ వ్యాఖ్యానించారు. ఈ అవార్డుతో ప్రపంచంలోకి స్వేచ్ఛగా దూసుకెళ్లేందుకు గల అడ్డంకులు తొలిగి పోయాయన్నారు. ఐడీడీ సమస్యతో బాధపడుతున్న పిల్లలు, వారి తల్లిదండ్రులకు గల అడ్డంకి తొలిగినట్లేనన్నారు. నయీ దిశ సంస్థను తల్లిదండ్రులు తమ స్వంత సంస్థగా భావించడమే తమ విజయానికి కారణమని చెప్పారు. నయీ దిశ రీసోర్స్ సెంటర్ ఆన్ లైన్ లో 5000 కుటుంబాలకు మద్దతుగా నిలిచింది.

IN THE COURT OF THE IXTH ADDITIONAL CHIEF JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
O.P. NO.1058 OF 2019

Between:
Wagdare Raghunath .....Petitioner
And
Naveen Raj Kumar Gottimukkla & others ..... Defendants

To
Naveen Raj Kumar Gottimukkla
S/o. Phichiya Gottimukkla
Aged: Major,
Occ: Owner of the crime vehicle
Bearing No.TS11UA7365
R/o.H.No.2-2-116/A/F/1, Tilak Nagar
Amberpet, Hyderabad
...Respondent No.1

Please take notice that the above named petitioner filed the above MV OP for award the compensation towards recieved injuries in an motor accident. The above case is posted to **20.03.2020** at 10.30 A.M. for your appearance either in person or through your counsel before the Hon'ble Court. Failing which the matter will be decided in your absence.

(BY ORDER OF THE CO